ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్

మా కలం - సామాన్యుడి బలం

స్వర్ణసాగరం

CELL : 9440352036

WWW.SWARNASAGARAM.COM

PRGI : APTEL/26/A1104

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

9440352036

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ

సంపుటి : 1, సంచిక : 216

పేజీలు : 8

శనివారం 31 అక్టోబర్ 2026

వెల : 2-00

మత్స్యకారుల సమస్యలపై ఆరా

- పడవలకు బీమా కల్పించే యోచన
- నష్టంపై పవన్ కల్యాణ్ సమీక్ష
- ఉప్పాడ రక్షణ గోడ పనులు వేగవంతం
- కాకినాడలో విద్యుత్ అంతరాయం
- ఉప్పాడలో భారీగా తీర కోత
- బీచ్ రోడ్డు ధ్వంసం.. రాకపోకలు బంద్
- 54,435 హెక్టార్లలో పంట నష్టం

అమరావతి, స్వర్ణసాగరం

అర్నబ్ తుపాను నేపథ్యంలో కాకినాడ జిల్లాలో జరిగిన నష్టం, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. అమరావతి నుంచి వర్చువల్ విధానంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో



ఉప్పాడ తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు - మిగతా2లో

బాబు పాలనలో ధరల షాక్



- ధరల పెరుగుదలపై జగన్ ఆందోళన
- చంద్రబాబు పాలనపై విమర్శలు
- నిత్యావసరాల ధరలతో పోలిక
- బియ్యం ధర రూ.2,375కు పెంపు
- ప్రామాయిల్ ధర రెట్టింపునకు పైగా

3లో



యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం

- యూసీసీ అమలు చేస్తాం
- 30 ఏళ్ల వరకు ఎస్పీకి అధికారం లేదు
- రామభక్తులపై కాల్పులను గుర్తుచేసిన షా
- ఓటు చోరీపై చర్చకు సిద్ధం
- యూసీసీపై దేశవ్యాప్త చర్చ

2



కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై కీలక నిర్ణయం

- మధ్యవర్తిగా జస్టిస్ దేశాయ్ నియామకం
- ఇరుపక్షాల అంగీకారంతో నిర్ణయం
- పరిష్కారానికి నిపుణుల సహకారం
- మధ్యవర్తిత్వానికి పూర్తి సహకారం
- నాలుగు వారాల తర్వాత సమీక్ష
- విచారణ నిలిపివేతకు గతంలో నిరాకరణ

జనవరి 25 నుంచి జనగణన

- ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మినహాయింపు
- మార్చి 1 అర్ధరాత్రి కీలక గడువు
- జనవరి 10 నుంచే స్వీయ నమోదు
- రెండు దశల్లో జనాభా లెక్కింపు
- జనగణనకు రూ.11,718 కోట్ల కేటాయింపు
- కరోనా కారణంగా ఐదేళ్లు ఆలస్యం
- చివరిసారిగా 2011లో జనాభా లెక్కింపు



2



ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా

2

- చివరి శ్వాస వరకు ప్రజాసేవ.. దేశం కష్టాల్లో ఉంటే సంబరాలా?
- ఎరువులు, గ్యాస్‌పై దుష్ప్రచారం.. రైతులపై ధరల భారం పడనివ్వం
- రైతు సంక్షేమమే లక్ష్యం.. పీఎం-కిసాన్‌కు రూ.4.5 లక్షల కోట్లు
- బనాస్కాంత రైతులపై ప్రశంసలు.. పశుసంవర్ధక రంగానికి ప్రోత్సాహం

ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్
- బద్రీనాథ్ నుంచి బయల్దేరిన కాసేపటికే గాల్లో సంబంధాలు కోల్పోయిన విమానం
- మృతుల్లో పైలట్‌తో పాటు కర్ణాటకకు చెందిన ఐదుగురు యాత్రికులు
- ప్రమాదం నేపథ్యంలో ట్రాన్స్ భారత్ ఏవియేషన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత
- వరుస ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ సీఎం హరీశ్ రావత్



2



మీ కష్టం తెలుసు.. తప్పక ఆదుకుంటాం

- సాధారణ స్థితికి తెచ్చేందుకే నిరంతరం శ్రమిస్తున్నాం
- పంటల బీమాతోనే ప్రతిరైతుకూ ధీమా
- డెల్టా కాలువల ఆధునీకరణతో ముంపు తొలగిస్తాం
- తుఫాను బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా
- షెల్టర్లలోని బాధితులకు బియ్యం, సరుకులు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి



నరసాపురం, స్వర్ణసాగరం:

అర్నబ్ తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులు, నష్టాలకు గురైన కొబ్బరి రైతులు, మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలో భాగంగా రెండో రోజు పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని పరిశీలించి, రైతులు, మత్స్యకారులు, స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నరసాపురం మండలం కొత్త నవరసపురంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రైతులతో మాట్లాడారు. పంట నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. రైతులు పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. ఇ-పంట విధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు బీమా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టం జరిగినప్పుడు బీమా ద్వారా పరిహారం పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ కూడా రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. రైతులు కష్టపడి పండించిన పంటకు నష్టం వాటిల్లకుండా చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. పంట కాలువల్లో నీటి ప్రవాహం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన గోదావరి డెల్టా కాలువల ఆధునీకరణకు రూ.3 వేల కోట్లు కేటాయించామని, పనులు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలిపారు. రైతులు ప్రకృతి సేద్యం వైపు మొగ్గు చూపాలని సూచించారు. దీనివల్ల పంటలకు డిమాండ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు. - మిగతా3లో

ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

ఉత్తరాఖండ్‌లో శుక్రవారం ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ దుర్ఘటన విషాదాంతంగా ముగిసింది. బద్రీనాథ్ నుంచి సహస్రధార వెళుతున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ జోషిమఠ్ సమీపంలోని చాయ్ గ్రామ సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పైలట్‌తో సహా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురు యాత్రికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద వార్త అందిన వెంటనే ఉత్తరాఖండ్ పోలీస్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ఆర్మీ బృందాలు సంయుక్తంగా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, మృతుల్లో హెలికాప్టర్ పైలట్ కెప్టెన్ హిమాన్షు సభర్వాల్ (ఢిల్లీ) కాగా, ప్రయాణికులను ప్రతాప, అరుణ్, శంకర్ గౌడ, సుధీర్ కె, హెచ్.ఎస్. నటరాజాగా గుర్తించారు. వీరంతా కర్ణాటకకు చెందినవారని పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలం నుంచి ఆరుగురి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు ధ్రువీకరించారు. మృతదేహాలను రోడ్డు మార్గం ఉన్న ప్రాంతానికి తరలించే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.



రెండు నిమిషాల్లోనే తెగిన సంబంధాలు

చమోలీ ఎస్పీ సుర్జీత్ సింగ్ పన్వార్ వెల్లడించిన వివరాల ప్రకారం, “ట్రాన్స్ భారత్ ఏవియేషన్” సంస్థకు చెందిన ఈ హెలికాప్టర్ మధ్యాహ్నం 1.12 గంటలకు బద్రీనాథ్ సివిల్ హెలిప్యాడ్ నుంచి బయలుదేరింది. కేవలం రెండు నిమిషాల వ్యవధిలోనే, మధ్యాహ్నం 1.14 గంటల సమయంలో జోషిమఠ్ సమీపంలో హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. హెలికాప్టర్ గాల్లో ఉండగానే అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లడం చూశామని సమీప ప్రాంతాల్లోని స్థానికులు తెలిపారని ఆయన వివరించారు. ఉత్తరాఖండ్ సివిల్ ఏవియేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖజణూ) కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ తెగిపోవడంతో పాటు, ట్రాకింగ్ సిస్టమ్ నుంచి కూడా అది అదృశ్యమైనట్లు తెలిపింది.

సంస్థ సేవలు నిలిపివేత

ఈ దుర్ఘటన నేపథ్యంలో, ముందుజాగ్రత్త చర్యగా ట్రాన్స్ భారత్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన అన్ని హెలికాప్టర్ల సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు యూసీడీఏ ప్రకటించింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న హెలికాప్టర్ ప్రమాదాలపై ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత హరీశ్ రావత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. “ఇది చాలా బాధాకరమైన విషయం. రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలను సురక్షితంగా మార్చాల్సిన అవసరం ఉంది. వరుసగా ఇలాంటి సంఘటనలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తగిన మార్పులు చేయాలి” అని ఆయన డిమాండ్ చేశారు.

49.6 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

యూపీ నుంచి బెంగాల్ వరకు పేదరికంభారతదేశంలో తీవ్ర పేదరికం 12 ఏళ్ల కాలంలో అత్యంత వేగంగా క్షీణించిందని వరల్డ్ బ్యాంక్ తన తాజా నివేదికలో వెల్లడించింది. 2011 సంవత్సరంలో ఏకంగా దేశ జనాభాలో 27.1 శాతంగా ఉన్న తీవ్ర పేదరికం రేటు, 2023 నాటికి 2.6 శాతానికి పడిపోయిందని స్పష్టం చేసింది. ఈ కాలంలో భారతదేశం సుమారు 496 మిలియన్ల మంది ప్రజలను (49.6 కోట్లు) విజయవంతంగా పేదరికం నుంచి బయటపడేసిందని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. ‘ఇండియా పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్: అక్టోబర్ 2026’ పేరిట విడుదలైన ఈ రిపోర్ట్ ప్రకారం– ఈ పేదరికం అంచనాలను 2021 కొనుగోలు–శక్తి– సమతుల్యత (ప్రస్తా– పర్చేజింగ్, పవర్, పారిటీ) ఆధారంగా లెక్కించారు. వరల్డ్ బ్యాంక్ ఈ నివేదికలో పేదరికాన్ని అంచనా వేయడానికి రోజుకు 4.20 డాలర్ల ఆదాయాన్ని దిగువ మధ్య ఆదాయ దేశాల పేదరిక పరిమితిగా, రోజుకు 3 అమెరికన్ డాలర్లను తీవ్ర పేదరిక ప్రమాణంగా తీసుకొని ఈ గణాంకాలను వెల్లడించింది.

2011–2023 మధ్య కాలంలో రోజుకు 4.20 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న జనాభా వాటా 57.7 శాతం నుంచి 16.1 శాతానికి తగ్గింది. ఈ మార్పుతో సుమారు 49.6 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు ప్రపంచ బ్యాంక్ నివేదిక పేర్కొంది. అదే సమయంలో రోజుకు 3 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవించే తీవ్ర పేదరికం రేటు– 27.1 శాతం నుంచి 2.6 శాతానికి పడిపోయింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పేదరికాన్ని తగ్గించిన దేశాల్లో భారత్ కూడా ఒకటని వరల్డ్ బ్యాంక్ అభిప్రాయపడింది. గత దశాబ్ద కాలంలో భారత్– పేదరికాన్ని తగ్గించడంలో అద్భుతమైన పురోగతిని సాధించిందని పేర్కొంది. పేదరికం తగ్గినా ఆదాయ అసమానతలు మాత్రం కొనసాగుతున్నట్లు ప్రపంచ బ్యాంకు తెలిపింది. ఇక్కడ ఎక్కువగా సంపాదించే వారు, తక్కువగా సంపాదించే వారి ఆదాయం మధ్య భారీ వ్యత్యాసం ఉందని స్పష్టం చేసింది.



పేదరికం తగ్గడానికి కారణాలివే!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్‌పై ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశంలో పేదరికం తగ్గడానికి కారణాల్ని కూడా వరల్డ్ బ్యాంక్ ప్రస్తావించినట్లు ఆమె తెలిపారు. వినియోగ వ్యయం పెరగడం, మెరుగైన ఉపాధి అవకాశాలు ముఖ్యంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు పెరగడం, ఆహార సబ్సిడీలతో పాటు ఇతర సామాజిక సంక్షేమ పథకాలు విస్తరించడం వంటివి పేదరికం తగ్గడానికి దోహదపడ్డాయని ప్రపంచ బ్యాంక్ గుర్తించినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన విధానపరమైన నిర్ణయాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కారణంగానే ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని, తీర్పును గెల్చుకుంటోందని ఆమె అన్నారు. ఉపాధి అవకాశాల్ని మరింత పెంచడం, కుటుంబ ఆదాయాల్ని బలోపేతం చేయడం, ప్రజా సేవల పంపిణీ ద్వారా పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పుకొచ్చారు. రాబోయే సంవత్సరాల్లోనూ భారతదేశంలో పేదరికం తగ్గే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. రోజుకు 4.20 డాలర్ల ఆదాయ పరిమితి ప్రకారం 2026లో పేదరికం రేటు 14.2 శాతం నుంచి, 2028 నాటికి 12.1 శాతానికి తగ్గొచ్చని పేర్కొంది. అయితే ఇది ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా రూపొందించిన ప్రాథమిక అంచనాలేనని, ఉపాధి, ఆర్థిక గణాంకాల్లో మార్పులు వచ్చినప్పుడు దానికి అనుగుణంగా ఇది మారొచ్చని తెలిపింది.

గ్రామీణ ప్రాంతాల్లో పురోగతి అయినా!


గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కుటుంబాల జీవన ప్రమాణాలు ఇటీవలి కాలంలో మెరుగుపడ్డాయని ప్రపంచ బ్యాంక్ నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం వేగంగా తగ్గడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికీ పేద కుటుంబాల్లో ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నారని నివేదిక తెలిపింది. ప్రధానంగా అక్కడ ఉత్పాదకత తక్కువగా ఉండటం, వ్యవసాయం కాకుండా ఇతర మెరుగైన ఉద్యోగాలు అందుబాటులో లేకపోవడం ప్రధాన సమస్యలు అని వివరించింది. దేశంలో పేద జనాభాలో దాదాపు 57 శాతం మంది ఉత్తర్ ప్రదేశ్ నుంచి బెంగాల్ వరకు విస్తరించిన రాష్ట్రాల్లోనే ఉన్నారని రిపోర్ట్ తెలిపింది. దేశవ్యాప్తంగా పేదరికాన్ని మరింత తగ్గించాలంటే ఈ రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాల్ని మరింత పెంచడం కీలకం అని సూచించింది.

యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం

ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్ర హోంమంత్రి అమిత్? షా శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే దీనిని అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని వెల్లడించారు.

మమ్మల్ని ఎవరూ కదిలించలేరు!

ప్రస్తుతం యూపీలో బీజేపీ ప్రభుత్వం సుస్థిరంగా ఉందని, దానిని ఎవరూ కదిలించలేరని అమిత్ షా అన్నారు. “యూపీ లో బీజేపీ ప్రభుత్వం అంగదుడి పాదం (కదిలించలేనిది) లాంటిది. దీనిని ఎవరూ కదిలించలేరు. బీజేపీ మళ్లీ యూపీలో ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు” అని పేర్కొన్నారు. మరోవైపు సమాజ్?వాదీ పార్టీ ఇకపై యూపీలో అధికారంలోకి రాదని అమిత్ షా అన్నారు. “అఖిలేశ్ బాబూ, గుర్తుంచుకోండి. వచ్చే 30 ఏళ్ల వరకు మీ పార్టీ ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ప్రజలు మీ మూడో తరానికి కూడా క్షమించరు” అని అన్నారు. ఈ సందర్భంగా 1990 అక్టోబర్ 30న అయోధ్యలో కరసేవకులపై పోలీసులు జరిపిన కాల్పులను అమిత్ షా ప్రస్తావించారు. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం పోరాడుతున్న కరసేవకులపై సమాజ్‌వాదీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులు కాల్పులు జరిపారని ఆయన గుర్తు చేశారు. “నేను (సమాజ్‌వాదీ పార్టీ) వారిని అడగాలని అనుకుంటున్నాను. ఏ ప్రాతిపదికన మీరు ప్రభుత్వం ఏర్పాటు గురించి మాట్లాడుతున్నారు మీరు రామభక్తులపై కాల్పులకు ఆదేశించారు. కానీ మేము రామమందిరాన్ని నిర్మించాం” అని పేర్కొన్నారు.



ఓటు చోరీపై ఏమన్నారంటే?

మరోవైపు విపక్షాలు చేస్తున్న ‘ఓటు చోరీ’ ఆరోపణలపై కూడా అమిత్ షా మండిపడ్డారు. వారిని మ్యాచ్ ఓడిపోయిన తర్వాత అంపైర్?ను నిందించే జట్టుతో పోల్చారు. “మ్యాచ్ ఓడిపోయిన తర్వాత, వాళ్లు అంపైర్‌ను నిందిస్తున్నారు. ఓట్ చోరీ జరిగిందని ఆరోపిస్తున్నారు. పార్లమెంట్?లో ఈ అంశంపై చర్చకు బీజేపీ సిద్ధంగా ఉంది. ఈ రోజే వచ్చి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోనివ్వండి. మేము ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పడానికి సిద్ధంగాఉన్నాం. పార్లమెంట్‌లో చర్చ జరగనివ్వండి” అని అన్నారు.

కాగా, ఈ రోజు ఉత్తరప్రదేశ్‌లోని డాక్టర్ రామ్? మనోహర్ లోహియా నేషనల్ లా యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని అమిత్ షా ప్రారంభించారు. తమ పార్టీ సిద్ధాంతకర్తలైన శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు ఆయన పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్? మౌర్య, బ్రజేశ్ పాఠక్, కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్మృతి ఇరానీ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పౌరస్మృతిపై చర్చ

ప్రస్తుతం దేశవ్యాప్తంగా యూసీసీని అమలు చేయాలని పలు రాష్ట్రాలకు చెందిన బీజేపీ నేతలు పిలుపునిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమిత్ షా కూడా యూసీసీ అమలు గురించి మాట్లాడడం గమనార్హం. ఇటీవల అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ దేశవ్యాప్తంగా యూసీసీ అమలు చేయాలని పిలుపునిచ్చారు. యూసీసీ లేకపోవడం వల్ల ఎక్కువగా నష్టపోతున్న వారిలో ముస్లిం మహిళలు ఉన్నారని ఆయన అన్నారు. బహుభార్యత్వం లాంటి సమస్యలను పరిష్కరించడానికి ఉమ్మడి పౌరస్మృతి అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అసోంలో ఇప్పటికే యూసీసీని నోటిఫై చేశామని ఆయన గుర్తు చేశారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ కూడా యూసీసీ ప్రస్తుతం చాలా అవసరమని వ్యాఖ్యానించారు. చట్టంలో ఏకరూపత తీసుకురావడానికి కేంద్ర పౌరస్మృతి ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. బంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి ఇటీవల మాట్లాడుతూ, ఉత్తరాఖండ్, గుజరాత్‌ల తరహాలో తమ ప్రభుత్వం 6నెలల్లోగా లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్‌లకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలు ప్రవేశపెట్టి, రాష్ట్రంలో యూసీసీని అమలు చేస్తామని ప్రకటించారు. అంతేకాదు బంగాల్? కోసం ఏకరూప పౌరస్మృతి ముసాయిదాను పరిశీలించడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్? రంజనా ప్రకాశ్ దేశాయ్? నేతృత్వంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. బంగాల్ సర్కార్? ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, యూసీసీ ద్వారా వివాహం, విడాకులు, వారసత్వం, దత్తతకు సంబంధించిన విషయాల్లో అన్ని వర్గాల వారికి సమానంగా పౌరచట్టాలను వర్తింపజేస్తారు.

జనవరి 25 నుంచి జనగణన

భారతదేశ వ్యాప్తంగా 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనగణన మొదలవుతుందని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. అయితే ఎన్నికలు జరిగే ఉత్తర్‌ప్రదేశ్, మణిపుర్, గోవా, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో జనగణన ఉండదని స్పష్టం చేసింది. అలాగే మంచు కురిసే జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్‌ప్రదేశ్‌లోనూ జనగణన ఉందని పేర్కొంది. భారత రిజిస్ట్రార్ జనరల్ (ఆర్‌జీఐ), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ కుమార్ నారాయణ్ జారీ చేసిన ప్రకారం, జనాభా గణనకు రిఫరెన్స్ తేదీగా 2027 మార్చి 1 అర్ధరాత్రి 12 గంటలుగా నిర్ణయించారు. ఆర్‌జీఐ ప్రకారం, జనగణన ప్రక్రియలో భాగంగా 2027 మార్చి 1 నుంచి మార్చి 5 వరకు ‘సవరణ దశ’ (రివిజినల్ రౌండ్) ఉంటుంది. ఇంటింటికీ తిరిగి జనాభాను లెక్కించే ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు, అంటే 2027 జనవరి 10 నుంచి జనవరి 24 వరకు ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే (సెల్ఫ్–ఎన్యూమరేషన్) అవకాశం కల్పిస్తారు.

రెండు దశల్లో గణన

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత జరుగుతున్న 8వ జనగణన ఇది. దీనిని రెండు దశల్లో నిర్వహిస్తారు. మొదటిది గృహాల జాబితా తయారీ, గృహ గణన, రెండోది జనాభా లెక్కింపు. ప్రతి పదేళ్లకు ఒకసారి జరిగాల్సిన ఈ ప్రక్రియ ఈసారి కాస్త లేటయ్యింది. వాస్తవానికి జగగణన 2021లోనే జరగాల్సి ఉండగా, కోవిడ్–19 మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఈ భారీ జనాభా గణన ప్రక్రియ కోసం కేంద్ర మంత్రివర్గం రూ.11,718 కోట్లు కేటాయించింది. వాస్తవానికి, గతంలోనే మణిపూర్‌లో 2027 జనాభా గణనకు సంబంధించి గృహాల జాబితా తయారీ ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు =+× జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. భారతదేశంలో చివరిసారిగా 2011లో జనాభా గణన జరిగింది. అప్పుడు దేశ జనాభా 121 కోట్లుగా నమోదైంది; ఇందులో 62.32 కోట్ల మంది పురుషులు, 58.75 కోట్ల మంది మహిళలు ఉన్నారు. ఆ సమయంలో దేశంలో 24.95 కోట్ల కుటుంబాలు ఉన్నాయి

ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా

దేశానికి అన్నదాతలే మూల స్తంభాలని, తన చివరి శ్వాస వరకు ప్రజా సేవలో పునరంకితమవుతానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన గుజరాత్‌లోని బనాస్కాంత జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ‘భారత్ బోవైన్ బ్రీడింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్’ను ప్రధాని ప్రారంభించారు. దీంతో పాటు రూ.14,000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడారు. ‘నా జీవితంలో చివరి క్షణం వరకు ప్రజల సేవలోనే నిమగ్నమై ఉంటాను. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తికి, కుటుంబంలోని ఏ తరంలోనూ కనీసం పంచాయతీ సర్పంచ్‌గా కూడా ఎవరూ పనిచేయని నేపథ్యం ఉన్న నాకు, మీరు మొదట గుజరాత్‌కు, ఆ తదనంతరం భారతావనికి సేవ చేసే గొప్ప బాధ్యతను, అవకాశాన్ని అప్పగించారు. నేను సాధించిన ప్రతి విజయానికి, పొందిన ప్రతి పురోగతికి మూలం దేశ ప్రజలే. ఈ దేశ ప్రజల రుణం నేను ఎప్పటికీ తీర్చుకోలేను. జీవితాంతం వారికి రుణపడి ఉంటాను’ అని మోదీ అన్నారు.

విపత్తుల వేళ దుష్ప్రచారం

పశ్చిమాసియాలో తలెత్తిన ఉద్రిక్తతలు, అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల వేళ ప్రతిపక్షాలు అనుసరిస్తున్న వైఖరిపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఏదైనా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఆనందించే మనస్తత్వం ఉన్న కొందరు వ్యక్తులు మన మధ్యే ఉన్నారని మోదీ విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధం తలెత్తిన సమయంలో దేశంలో తీవ్రస్థాయిలో ఎరువుల కొరత ఏర్పడుతుందని, వంటగ్యాస్ సరఫరా నిలిచిపోతుందంటూ కావాలని పుకార్లు సృష్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే ఏకైక లక్ష్యంగా ఈ అసత్య ప్రచారాలు చేశారని దుయ్యబట్టారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు ఆకాశాన్నంటినప్పటికీ, ఆ ధరల భారాన్ని భారతీయ రైతులపై పడకుండా కేంద్ర ప్రభుత్వం ఆ ఖర్చును భరించిందని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా ఎరువులు, గ్యాస్ కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. “దేశంలోని ప్రతి రైతు, యువకుడు, ఆడబిడ్డ ‘వికసిత భారత్’ నిర్మాణ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. కానీ దురదృష్టవశాత్తూ ఇది కొందరికి నచ్చటం లేదు. దేశం కష్టాల్లో ఉంటే చూడాలనుకునే వాళ్లు దేశంపైకి ఏదైనా ఆపద వస్తే వారికి ఎంతో ఆనందం. ఇరాన్, గల్ఫ్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధమే దీనికి తాజా ఉదాహరణ. ఈ యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సమైక్యంగా సన్నద్ధమవుతుంటే.. వీళ్లు మాత్రం వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారు. కావాలనే తప్పుడు ప్రచారాలు సృష్టించారు. రైతులకు ఎరువులు దొరకవని భయపెట్టారు. కృత్రిమంగా క్యూలైన్లు సృష్టించి వాతావరణాన్ని చెడగొట్టారు. ఇకపై గ్యాస్ సిలిండర్లు దొరకవని మహిళలను భయపెట్టారు. దేశంలో అశాంతి, గందరగోళం సృష్టించడమే వారి లక్ష్యం”

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ప్రధాని పునరుద్ఘాటించారు. దేశంలోని చిన్న, సన్నకారు రైతులకు ఆసరాగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ‘పీఎం–కిసాన్ సమ్మాన్ నిధి’ పథకం ద్వారా రూ. 4.5 లక్షల కోట్లను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసిందని వివరించారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, పశుసంవర్ధక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నూతన ఉత్తేజం అందిస్తున్నామని తెలిపారు. బనాస్కాంత జిల్లా వ్యవసాయ, సహకార రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రధాని ప్రత్యేకంగా మోదీ కొనియాడారు. ఇక్కడి రైతుల శ్రమ, పట్టుదల దేశానికే ఆదర్శమని చెప్పారు. బనాస్కాంత ప్రాంతంలో పండే బంగాళాదుంపలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయన్నారు. ఇక్కడి రైతు వద్దకు వచ్చి ‘మేము బంగాళాదుంపల నుంచి బంగారం తయారు చేసి ఇస్తాం’ అని చెప్పే ధైర్యం ఎవరూ చేయలేరన్నారు. ఎందుకంటే, తమ కష్టంతో బంగాళాదుంపల ద్వారా బంగారాన్ని ఎలా పండించాలో ఇక్కడి రైతులకు బాగా తెలుసని చెప్పారు.

కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై సుప్రీం కీలక నిర్ణయం

కృష్ణా– గోదావరి (కేజీ) బేసిన్ గ్యాస్ వివాదానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇతరుల మధ్య ఉన్న కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్‌ను ఏకైక మధ్యవర్తిగా నియమించింది. ఈ మధ్యవర్తిత్వానికి అన్ని పక్షాలు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చాయని వెల్లడించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ఇతర న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎమ్. పంచోలితో కూడిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ నియామకాన్ని ప్రకటించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం ముందుకు కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు కేసు విచారణకు వచ్చింది. ఈ వివాదానికి సంబంధించి అన్ని పక్షాలు ఒక ఆచరణాత్మక పరిష్కారాన్ని కనుగొనలేకపోయాయన్న సమాచారం ధర్మాసనం దృష్టికి చేరింది. ఈ కేసులో రిలయన్స్ ఇండస్ట్రీస్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించారు. ‘ఈ వివాదాన్ని కోర్టు వెలుపల పరిష్కరించుకోగలమేమో చూద్దాం. ఈ కేసులో మీరు (సుప్రీంకోర్టునుద్దేశించి) ఎవరిని మధ్యవర్తిగా నియమించాలనుకుంటే వారిని నియమించండి’ అని సిబల్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందించింది. కేజీ బేసిన్ వివాదానికి సంబంధించి మధ్యవర్తిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ పేరును ప్రతిపాదించింది. ఆమెకు ఉన్న కమర్షియల్ లిటిగేషన్ బ్యాక్‌గ్రౌండ్, పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని ఇరు పక్షాలు పరిష్కారం కోసం ప్రయత్నించాలని పిలుపునిచ్చింది. అలాగే ఇరుపక్షాలు సూచించిన ఇద్దరు నిపుణుల సహాయాన్ని తీసుకోవాలని మధ్యవర్తిని కోరతామని పేర్కొంది.

‘వివాద పరిష్కారంలో మధ్యవర్తికి పూర్తిగా సహకరిస్తాం’

మరోవైపు, కేజీ బేసిన్ వివాదంలో కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. తాము మధ్యవర్తికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇరు పక్షాలు మధ్యవర్తి ముందు తమ ప్రజెంటేషన్ ఇవ్వొచ్చని అన్నారు. మధ్యవర్తి ముందు పక్షాలు తమ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా కొంత సమయం కేటాయించాలని ధర్మాసనాన్ని కోరారు.

క్లీన్ ఎనర్జీ రంగానికి కొత్త ఊపు

2030 నాటికి 220 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యంగా భారత్ అడుగులు

ప్రస్తుత హరిత ఇంధన సామర్థ్యంలో ప్రైవేటు రంగానిదే 74 శాతం వాటా

నవంబర్ 2 నుంచి న్యూఢిల్లీలో భారత్ రిన్యూవబుల్ ఎనర్జీ సమిట్



న్యూఢిల్లీ, స్వర్ణసాగరం

భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగం భారీ పెట్టుబడులు, దేశీయ ఉత్పాదక సామర్థ్యం, విద్యుత్ నిల్వ వ్యవస్థల విస్తరణతో సరికొత్త ప్రగతి దిశగా పయనిస్తోంది. 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న భారత్‌కు 2027 నుంచి 2030 మధ్య క్లీన్ ఎనర్జీ విలువ ఆధారిత రంగాల్లో సుమారు 220 బిలియన్ డాలర్లు (రూ.18.5 లక్షల కోట్లకు పైగా) పెట్టుబడులు వచ్చే అవకాశాలున్నాయి. కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ జె.వి.ఎన్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశ హరిత ఇంధన పరివర్తనలో ప్రైవేటు రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. 2026 ఆగస్టు నాటికి దేశ శిలాజేతర ఇంధన సామర్థ్యం 304 గిగావాట్లను దాటిందని, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే రికార్డు స్థాయిలో 55.29 గిగావాట్ల సామర్థ్యం అదనంగా చేరిందని వెల్లడించారు. 2030 లక్ష్యాన్ని చేరుకోవడానికి మరో 195 గిగావాట్ల సామర్థ్యాన్ని జోడించాల్సి ఉందని, ఇందుకు ప్రాజెక్టుల అమలు, గ్రిడ్ మౌలిక సదుపాయాలు, ఉత్పాదక సామర్థ్యాల పెంపు కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో ప్రైవేటు కంపెనీల వాటా సుమారు 74 శాతంగా ఉందన్నారు. దేశీయంగా సోలార్ మాడ్యూల్ ఉత్పాదక సామర్థ్యం 225 గిగావాట్లకు, సోలార్ సెల్ సామర్థ్యం 37 గిగావాట్లకు చేరగా, పవన విద్యుత్ టర్బైన్ల తయారీ సామర్థ్యం 24 గిగావాట్లుగా ఉందని వివరించారు. 2014 నుంచి 2026 మధ్య ఈ రంగానికి 22 బిలియన్ డాలర్లకు పైగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, 130 బిలియన్ డాలర్ల దేశీయ పెట్టుబడులు లభించాయని తెలిపారు. పెరుగుతున్న హరిత విద్యుత్ ఉత్పత్తికి అనుగుణంగా విద్యుత్ గ్రిడ్ వ్యవస్థను ఆధునీకరించడం, నిల్వ సామర్థ్యాన్ని పెంచడం అవసరమని పేర్కొన్నారు. 2031-32 నాటికి దేశానికి సుమారు 411 గిగావాట్ అవర్స్ విద్యుత్ నిల్వ సామర్థ్యం అవసరమవుతుందని అంచనా వేశారు. వికేంద్రీకృత పునరుత్పాదక ఇంధన పథకాల ద్వారా సామాన్యులు, రైతులకు ప్రయోజనం చేకూరుతోందని, పీఎం సూర్య ఘర్ పథకం 60 లక్షల గృహాలకు చేరువవగా, పీఎం-కుసుమ్ ద్వారా సుమారు 30 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని తెలిపారు. 2047 నాటికి 1,800 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యం, 2070 నాటికి నెట్‌జీరో ఉద్గారాల లక్ష్యాలను సాధించాలని భారత్ సంకల్పించిందన్నారు. నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ ద్వారా 2030 నాటికి 50 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ హరిత పరివర్తన ద్వారా దేశంలో సుమారు 34 లక్షల పర్యావరణహిత ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ 2 నుంచి 5 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 'భారత్ రిన్యూవబుల్ ఎనర్జీ సమిట్ అండ్ ఎక్స్‌పో--2026' నిర్వహించనున్నారు. దీనితో పాటు 9వ అంతర్జాతీయ సోలార్ అలయన్స్ అసెంబ్లీ, 4వ అంతర్జాతీయ గ్రీన్ హైడ్రోజన్ సదస్సు కూడా జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో 75కు పైగా దేశాల ప్రతినిధులు, 400 మందికి పైగా ప్రదర్శకులు, 500 మంది వక్తలు పాల్గొననున్నారు. విధాన నిర్ణేతలు, పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులకు ఈ సదస్సు అంతర్జాతీయ వేదికగా నిలవనుంది.

అభివృద్ధి చేస్తాం.. ఆశీర్వదించండి

ఎన్.జె.ఆర్. కాలనీలో వైసీపీ ఇంటింటి ప్రచారం

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. అభివృద్ధికి కృషి చేస్తామంటూ అభ్యర్థుల భరోసా

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మద్దతు తెలపాలని ఓటర్లకు విజ్ఞప్తి



స్వర్ణసాగరం - వాకాడు

మండల కేంద్రంలోని నేదురుమల్లి జనార్దన్ రెడ్డి (ఎన్.జె.ఆర్.) గిరిజన కాలనీలో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థులు శుక్రవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కీలక నాయకులు గూడూరు సుధాకర్ రెడ్డి, పెంచల్ రెడ్డి ఆధ్వర్యంలో వాకాడు-1 ఎంపీటీసీ అభ్యర్థి గూడూరు సుధ, వాకాడు-2 ఎంపీటీసీ అభ్యర్థి సంగీతం మానస కాలనీలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లను కలిశారు. ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేస్తూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను అభ్యర్థుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ప్రస్తావించిన అంశాలపై స్పందించిన అభ్యర్థులు, ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తే కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు స్థానిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తమకు ప్రజల మద్దతు, రాజకీయంగా తగిన బలం అవసరమని పేర్కొన్నారు. అందుకే రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమకు అవకాశమివ్వాలని, ప్రజాసేవకు అంకితమై పనిచేస్తామని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సంగీతం భాస్కర్, భాగ్యరాజ్, బాబు, మనోహర్‌తో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏలూరు మేయర్ పీఠం కోసం హోరాహోరీ

ఏలూరు : ఆంధ్రప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థల్లో అమలులోకి వచ్చిన ప్రత్యక్ష ఎన్నికల విధానంతో ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠం కోసం హోరాహోరీ సమరం నడుస్తోంది. కూటమి పొత్తు ఒప్పందంలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించిన ఈ మేయర్ స్థానానికి ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు కూటమి ఉమ్మడి అభ్యర్థిగా బరిలో నిలవగా.. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గంటా మోహన్ రావు ప్రత్యర్థిగా తలపడుతున్నారు.కూటమి అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికి స్థానిక రాజకీయాల్లో దశాబ్దాల క్షేత్రస్థాయి అనుభవం అతిపెద్ద బలం. గతంలో సుదీర్ఘకాలం టీడీపీలో ఉండి, సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, ఏలూరు మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఆయనకుంది. 2019 నుంచి ఏలూరు జనసేన ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ పార్టీ కేడర్‌ను నిర్మించడంతో పాటు, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్‌గా కార్మిక, ప్రజా సంఘాలతో ఆయనకు బలమైన అనుబంధం ఉంది. దీనికితోడు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చరిష్మా, టీడీపీ-జనసేన సంప్రదాయ కాపు, బీసీ, బలిజ ఓటు బ్యాంకు ఒక్కతాటిపైకి రావడం ఆయనకు కొండంత అడ్వాంటేజ్. అయితే, ఏలూరు మేయర్ సీటు తమకే కావాలంటూ ప్రారంభంలో స్థానిక టీడీపీ కేడర్, ఆశావహులు వ్యక్తం చేసిన తీవ్ర అసంతృప్తి, ఎమ్మెల్యే బడేటి చంటి వర్గంతో సమన్వయం సాధించడంలో తొలుత ఎదురైన అంతర్గత అసంతృప్తి అప్పలనాయుడికి కొంత ప్రతిబంధకంగా మారాయి.మరోవైపు వైసీపీ అభ్యర్థి గంటా మోహన్ రావు కూడా నగరంలో బలమైన ఆర్థిక, సామాజిక వనరులున్న నాయకుడిగా బరిలోకి దిగారు. నగరంలోని బీసీ వర్గాలతో పాటు, సంప్రదాయంగా వైసీపీ వెన్నంటి నిలిచే మైనార్టీ, ఎస్సీ , కొన్ని కార్మిక వాడల ఓటు బ్యాంకుపై ఆయన ప్రధానంగా ఆశలు పెట్టుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అమలైన సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుస్తూ, ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రచారం చేస్తూ కేడర్‌ను మోహరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, గత మున్సిపల్ పాలకవర్గంపై ఏలూరు ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత, గతంలో నగరంలో తాగునీటి కాలుష్యంతో పదుల సంఖ్యలో ప్రజలు అస్వస్థతకు గురైన చేదు జ్ఞాపకాలు ఇప్పటికీ నగరవాసుల మదిలో ఉండటం వైసీపీకి అతిపెద్ద మైనస్. అదీగాక, ఓటమి భయంతో నగరానికి చెందిన మాజీ మంత్రులు, కీలక వైసీపీ నేతలు ప్రచారానికి మొహం చాటేయడం, ఆయనకు పూర్తిస్థాయి అంగబలం కరువవ్వడం ప్రధాన బలహీనతగా మారింది.ఈ ఎన్నికల్లో డివిజన్ల స్థాయిలో కార్పొరేటర్ అభ్యర్థుల బలం మేయర్ పోరును ప్రత్యక్షంగా శాసిస్తోంది. నగరంలోని 62 డివిజన్లలో దాదాపు అన్ని చోట్లా కూటమి శ్రేణులు ముందస్తుగా సమన్వయ కమిటీలు వేసుకుని, బూత్ లెవల్ ప్రచారంలో స్పష్టమైన పైచేయి సాధించాయి. గతంలో తమ మధ్య ఉన్న అసంతృప్తులను పక్కనబెట్టి.. టీడీపీ ఎమ్మెల్యే బడేటి చంటి, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, జనసేన నేతలు ఏకతాటిపైకి వచ్చి అప్పలనాయుడి తరఫున ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు, వైసీపీకి చాలా డివిజన్లలో సమర్థులైన కార్పొరేటర్ అభ్యర్థులే దొరక్కపోవడం, బరిలో ఉన్నవారు సైతం సొంత ఖర్చులతో రిస్క్ తీసుకోలేక చతికిలపడటం మేయర్ అభ్యర్థి గంటా మోహన్ రావుకు క్షేత్రస్థాయిలో గొడ్డలిపెట్టుగా మారింది. సామాజిక సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. ఏలూరు నగరంలో దాదాపు 60 శాతానికి పైగా ఉన్న బీసీ, కాపు, వైశ్య, ఉద్యోగ వర్గాలు కూటమి ప్రభుత్వ అభివృద్ధి ఎజెండా, పెన్షన్ల పెంపు, దీపం-2' వంటి సంక్షేమ పథకాల వైపే స్పష్టంగా మొగ్గుచూపుతున్నాయి. అప్పలనాయుడికున్న క్లీన్ ఇమేజ్, స్థానిక నాయకత్వ పట్టు ఆయనకు సాధారణ తటస్థ ఓటర్లలోనూ ఆదరణ తెచ్చిపెడుతోంది. వైసీపీ కేవలం తమ పాత సంప్రదాయ ఓట్లను మాత్రమే నిలుపుకోగలుగుతుండగా, కొత్తగా ఓటర్లను ఆకర్షించే అంశాలేవీ ఆ పార్టీ వద్ద లేకపోవడం ప్రచారంలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.మేయర్ ప్రత్యక్ష పోరులో కూటమి-జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడికే దాదాపు 65 నుంచి 70 శాతం మేర స్పష్టమైన విజయావకాశాలు కనిపిస్తున్నాయి. టికెట్ కేటాయింపు సమయంలో తలెత్తిన విభేదాలను అధిగమించి కూటమి శ్రేణులు ఏకతాటిపైకి రావడం ఆయనకు అతిపెద్ద రక్షాకవచంగా మారింది. దీంతో గంటా మోహన్ రావు గట్టి పోటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకుని, అక్కడ జనసేన జెండా ఎగరడం దాదాపు లాంఛనమేనని అనుకోవచ్చు.



మీ కష్టం తెలుసు.. తప్పక ఆదుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

తుఫాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేల కూలాయని సీఎం తెలిపారు. రేపు సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని ప్రకటించారు. తొలుత గృహాలకు, ఆ తర్వాత వ్యవసాయ అవసరాలకు విద్యుత్ సరఫరా అందిస్తామన్నారు. అవసరమైన అదనపు సిబ్బందిని తెలంగాణ నుంచి కూడా రప్పిస్తున్నట్లు వెల్లడించారు. విద్యుత్ పునరుద్ధరణ పనులను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి.. కార్మికులతో కలిసి విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టేందుకు సీఎం సహకరించారు. విపత్కర పరిస్థితుల్లో నూ శ్రమిస్తున్న విద్యుత్ సిబ్బంది, కార్మికులను ముఖ్యమంత్రి అభినందించారు. పశ్చిమగోదావరి జిల్లాలోనే 12,500 చెట్లు నేల కూలాయని, వాటి వ్యర్థాలను త్వరితగతిన తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తుఫాను గాలుల కారణంగా కొబ్బరి చెట్లు, వరి పంటలు దెబ్బతిన్నాయని, బాధిత రైతులకు న్యాయం చేస్తామన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థలోనూ కొంత అంతరాయం ఏర్పడిందని, ప్రైవేటు టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సిగ్నల్స్ సమస్య తలెత్తిందని తెలిపారు. వీటిని కూడా పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మొగల్తూరు మండలం మాట్రేవు గ్రామంలోని తుఫాను షెల్టర్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. నాలుగు రోజులుగా అక్కడ ఆశ్రయం పొందుతున్న మహిళలు, ఇతర బాధితులతో మాట్లాడారు. తుఫాను తీరం దాటే సమయంలో తీవ్ర ఆందోళనకు గురయ్యామని వారు సీఎంకు వివరించారు. తుఫాను ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, అందువల్ల ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించ గలిగామని సీఎం తెలిపారు. వశిష్ట గోదావరిలో ఎదురవుతున్న సమస్యలను మత్స్యకారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సముద్ర ముఖద్వారం వద్ద కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించి, మత్స్యకారులు సులభంగా చేపల వేట సాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మాట్రేవు గ్రామం లోని తుఫాను షెల్టర్ సందర్శన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ.. అర్నబ్ తుఫాను ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించానన్నారు. ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పారు. రాత్రంతా సమీక్షలు నిర్వహిస్తూ వాతావరణ పరిస్థితులను అంచనా వేసి ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేశామని వివరించారు. కలెక్టర్లు, క్షేత్రస్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేశామని తెలిపారు. గతంతో పోలిస్తే ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించగలిగామని, దురదృష్టవశాత్తూ ఏడుగురు మృతి చెందారని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించామన్నారు. తుఫాను వల్ల ప్రాథమికంగా రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేసి కేంద్రానికి నివేదిక పంపించామని, పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేసి మరో నివేదిక అందిస్తామని తెలిపారు. నష్ట తీవ్రతను అంచనా వేసేందుకు కేంద్ర బృందం కూడా రాష్ట్రంలో పర్యటిస్తోందని చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని, ప్రజల భాగస్వామ్యంతో విపత్తును సమర్థంగా ఎదుర్కొన గలిగామని సీఎం అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువులను నింపేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏడాదికి మూడు విడతల్లో మొత్తం రూ.20 వేలు అందిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా రెండో విడతగా రూ.7 వేల చొప్పున రైతులకు జమ చేశామన్నారు. తుఫాను కారణంగా పంటలు నీట మునిగిన రైతులను కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. తుఫాను బాధిత కుటుంబాలకు బియ్యంతో పాటు కందిపప్పు, వంట నూనె, బంగాళదుంపలు తదితర నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని సీఎం తెలిపారు. సహాయ కార్యక్రమాల్లో భాగంగా బాధితులందరికీ ప్రభుత్వం ప్రకటించిన రేషన్ అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన చిట్టచివరి వ్యక్తికి కూడా న్యాయం జరగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నప్పటికీ తుఫాను బాధితుల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. మీడియా సమావేశం అనంతరం ముఖ్యమంత్రి తుఫాను బాధితులకు స్వయంగా రేషన్ సరుకులు పంపిణీ చేశారు. సీఎం వెంట మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

బాబు పాలనలో ధరల షాక్

స్వర్ణసాగరం తాడేపల్లి

ఏపీలో సామాన్యులకు దడ పుట్టిస్తున్న అన్ని రకాల చార్జీలు, ధరల పెరుగుదలపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో ప్రస్తుత ధరలు చూస్తే షాక్ కొడుతున్నాయన్నారు. ఏపీలో అంతకంతకూ పెరుగుతున్న ధరలపై వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఈ మేరకు తమ ప్రభుత్వ హయాంలోని ధరలకు, ప్రస్తుత చంద్రబాబు పాలనలోని ధరలకు మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. 2024లో జగన్ ప్రభుత్వంలో ఉన్న నిత్యావసర వస్తువుల ధరలు.. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వం లోని ధరలను పోలుస్తూ ట్వీట్ చేశారు. "మా హయాంలో సోనామసూరి బియ్యం రూ.1400 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.2,375కు పెరిగింది. మా హయాంలో పామాయిల్ వంటనూనె రూ.85 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.165కు పెరిగింది. మా హయాంలో సన్‌ఫ్లవర్ వంటనూనె రూ.110 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.189కి పెరిగింది. మా హయాంలో కిలో ఉల్లిపాయలు రూ.15 ఉంటే.. చంద్రబాబు పాలనలో రూ.80కి పెరిగింది" అని ఇలా నిత్యావసర వస్తువుల ధరలతో పాటు కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు తదితర అన్నీ పెంచేసిన చంద్రబాబు.. ప్రజల వెన్ను విరుస్తున్నారని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

మత్స్యకారుల సమస్యలపై చర్చ

-మొదటిపేజీ తరువాయి

మాధవ్ పాల్గొన్నారు. జిల్లాలో తుపాను వల్ల జరిగిన నష్టం, చేపట్టిన సహాయక చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు. "తీరప్రాంత మత్స్యకారుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు అన్వేషించాలి. వేట పడవలకు బీమా కల్పించే అంశంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. దీపావళి తర్వాత మత్స్యకార గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన ఉంటుంది. ఉప్పాడ తీరప్రాంత రక్షణ గోడ పనులు వేగవంతం చేయాలి. మత్స్యకారుల సమస్యలపై స్వయంగా అధ్యయనం చేస్తా." కాకినాడను అతలాకుతలం చేసిన అర్నబ్ : అర్నబ్ తుపాను కాకినాడ నగరాన్ని అతలాకుతలం చేసింది. తుపాను ప్రభావంతో వీచిన భారీ ఈదురుగాలులకు పలుచోట్ల చెట్లు నేలకొరిగి విద్యుత్ తీగలపై పడటంతో సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తుపాను ప్రభావం తగ్గి మూడు రోజులు గడుస్తున్నా నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఇంకా పూర్తిస్థాయిలో పునరుద్ధరణ కాలేదు. మూడు రోజులుగా కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో అలల తాకిడికి తీరం కోతకు గురైంది. ఇటీవల ఎత్తుగా నిర్మించిన రాళ్లగట్టును సైతం అలలు దాటుకుని విరుచుకుపడ్డాయి. ఉప్పాడ సమీపంలోని కొత్తపట్నం, కొత్తపేట, పల్లిపేట, సుబ్బంపేట, రంగంపేటతో పాటు ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే బీచ్ రోడ్డు చాలా ప్రదేశాల్లో పూర్తిగా దెబ్బతింది. రాకపోకలు స్తంభించిపోయాయి. మరోవైపు అర్నబ్ తుపాన్ రైతన్నల ఆశలను గల్లంతు చేసింది. కాకినాడ జిల్లాలో కురిసిన వర్షం, బలమైన ఈదురుగాలుల కారణంగా జిల్లాలో 54,435 హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ పంటలకు సంబంధించి 4,183 హెక్టార్లలో వరి, 720 హెక్టార్లలో మినుము, అయిదు హెక్టార్లలో పత్తి, రెండు హెక్టార్లలో పెసర పంటకు నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

swarna sagaram_Swarna sagaram.qxd 10/30/2026 10:24 PM Page 1

నగరపాలక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి..

నవంబరు 1న ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్...175 పోలింగ్ కేంద్రాల్లో 350 లైవ్ స్ట్రీమింగ్ కెమెరాలు ఏర్పాటు

నగరపాలక ఎన్నికల అధికారి, కమిషనర్ పి నరసింహ ప్రసాద్

స్వర్ణ సాగరం పూతలపట్టు అక్టోబర్ 30

నవంబరు 1న జరగనున్న చిత్తూరు నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నగరపాలక ఎన్నికల అధికారి, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికలు – 2026 కోసం నగరపాలక సంస్థ పరిధిలో 60 వార్డుల్లో మొత్తం 175 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా ఎన్నికల అధికార, కలెక్టర్ సుమిత్ కుమార్ మార్గనిర్దేశం లో.. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లను, షామియానా, ర్యాంపులు, ప్రత్యేక ప్రతిభావంతుల కోసం వీల్ చైర్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణ కోసం 420 పీవోలు, ఏపీవోలు, 723 మంది ఓపీవోలను నియమించామన్నారు. పీవీకేఎన్ కళాశాలలో



ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ నుంచి శనివారం ఉదయం నుంచి ఎన్నికల సామాగ్రిని తరలించడం ప్రారంభమవుతుందన్నారు. నగరపాలక పరిధిలో మొత్తం 6 జోన్లు, 15 రూట్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు.నగరంలోని 175 పోలింగ్ కేంద్రాల్లో హైపర్ సెన్సిటివ్ 69, సెన్సిటివ్ 46, నార్మల్ 60 పోలింగ్ కేంద్రాలను గుర్తించి మేరకు భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు. మొత్తం 350 లైవ్ స్ట్రీమింగ్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 175 పోలింగ్ కేంద్రాల పరిధిలో మేయర్ ఎన్నికలతో పాటు, మరో తొమ్మిది వార్డులకు సంబంధించి 27 పోలింగ్ కేంద్రాల్లో కార్పొరేటర్ ఎన్నికలు జరుగుతుందన్నారు. నవంబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. చిత్తూరు నగరపాలక పరిధిలో మొత్తం 1,48,583 మంది ఓటర్లు ఉండగా, పురుషులు – 71,819 మంది, మహిళలు –76,734 మంది, ఇతరులు 30 మంది ఉన్నట్లు వివరించారు. నగర పాలక సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు వీలుగా, ఓటర్లు, రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

RNI : APTEL/26/A2367 OFFICE : 9440352036
SWARNA SAGARAM TELUGU DAILY
స్వర్ణసాగరం
తిరుపతి తెలుగు దినపత్రిక
చిత్తూరు | నెల్లూరు | అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

ఎన్నికల్లో జనసేన కు మద్దతుగా ప్రచారం

ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్న యువత

ఐరాల, స్వర్ణ సాగరం అక్టోబర్ 30 :

ఐరాల మండలం గుండ్లపల్లి ఎంపిటీసీ జనసేన అభ్యర్థి ఆకా పరమశివయ్య విస్తృత ఎన్నికల ప్రచారం,వేదగిరివారిపల్లి పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం గుండ్లపల్లి ఎంపిటీసీ నియోజకవర్గ జనసేన కూటమి అభ్యర్థి ఆకా పరమశివయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజలు, యువత, పెద్దలు, మహిళలను కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్యం, విద్య మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో



తాను ఎన్నికల బరిలో నిలిచినట్లు వివరించారు.2026 నవంబర్ 5వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం, మద్దతుతో తనకు ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని ఆకా పరమశివయ్య కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ, నవంబర్ 5న జరగనున్న ఎన్నికల్లో జనసేన కూటమి తరపున పోటీ చేస్తున్న ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ అభ్యర్థి మహేష్ స్వేరో గాజు గ్లాసు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి, అభ్యర్థులకు మద్దతు తెలియజేయాలని అఖండ విజయంతో గెలిపించాలని ప్రజలను కోరారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అభ్యర్థుల గురించి వివరించారు.

రాజకీయాలలో మహిళల సత్తాద - స్థానికపోరులో ఏకగ్రీవాలు

5 లో 3 టీడీపీ ఏకగ్రీవాలు



స్వర్ణ సాగరం పూతలపట్టు అక్టోబర్ 30

మహిళలు మహా రాణులు అన్నట్లుగా.. పూతలపట్టు నియోజకవర్గం లో ఐదు జడ్పిటిసి స్థానాలు ఉండగా అందులో మూడు జడ్పిటిసి స్థానాలను మహిళలు ఏకగ్రీవంగా నెగ్గి మహిళా మహా రాణులు అనిపించుకున్నారు. పూతలపట్టు జడ్పిటిసి సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శైలజ తేజోమూర్తి విద్యారంగములలో అగ్రగామిగా నిలిచారు. బంగారు పాళెం జడ్పిటిసి సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సుచిత్ర జయప్రకాశ్ నాయుడు అనేక రాజకీయ పదవులు పొంది సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం నుంచి వచ్చినవారు. యాదమరి జడ్పిటిసి సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మొర్రాజీ యశోద రాజకీయ పదవులు పొంది నిత్యం ప్రజలతో ఉన్నవారు.

సర్వేపల్లి లో "సోమిరెడ్డి" కాకాణి""ప్రచారహోరు"

5 జడ్పీ 75 ప్రాదేశికాలు తమవేనంటున్న నేతలు



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 30

సర్వేపల్లి నియోజకవర్గంలో జిల్లా పరిషత్ మండల ప్రాదేశికాల ఎన్నికల సందర్భంగా శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాకాణిగోవర్ధన రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారుశాసనసభ ఎన్నికలకు మించి ఈ ప్రచారాన్నలు జోరందుకున్నాయినియోజకవర్గంలో 5జిల్లా పరిషత్ ప్రాదేశికాలు అదే విధంగా 75 మండల పరిషత్ ప్రాదేశికాలుతమ తమఖాతాలలోజమ అవుతాయన్నగట్టి విశ్వాసంతో ముందుకు పోతున్నారు.తెలుగుదేశం రెండు సంవత్సరాలసంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు ప్రజా విశ్వాసం పొందుతాయన్న అభిప్రాయంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిగత ఐదు సంవత్సరాలవైసిపి పాలన విధానాలను తూర్పారపడుతుండగా మాజీమంత్రి కాకాణి 5 సంవత్సరాలవైకాపా పాలనలోనియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన విధానాలను వివరిస్తూ తెలుగుదేశం పై ఘాటైన విమర్శలు చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారుమొత్తం మీద సర్వేపల్లి లో సోమిరెడ్డి కాకాణితమ తమ బలాబలాలను ఈ ఎన్నికల ద్వార నిరూపించుకోవడంలోప్రచార శైలిని ఉధృతం చేశారు

రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు!

24వ విడత కింద ఒక్కొక్కరికి రూ.2 వేల జమ,



స్వర్ణసాగరం- తొట్టంబేడు,

తొట్టంబేడు మండలంలోని తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద పీఎం కిసాన్ పథకం 24వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని రైతులకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వివరించారు. ఈ విడతలో అర్హులైన రైతుల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున జమ చేసే కార్యక్రమాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా రైతులకు పథకం వివరాలు, నిధుల జమ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇఫ్కో మేనేజర్ మునిచంద్ర, సహకార సంఘం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి. చిరంజీవిరెడ్డి, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

"పోట్లపూడి" "విలుకానిపల్లి" టిడిపి ఎంపీటీసీఅభ్యర్థి ప్రవళిక ప్రచారం

మెజారిటీ సాధిస్తామన్నస్థానిక టిడిపి నేత గోపిరెడ్డి



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 30

మండలంలోని పొట్లపూడి విలుకానిపల్లిమండల ప్రాదేశికం నుంచి పోటీ చేస్తున్న గళ్ళ ప్రవళికఅధిక మెజారిటీతో గెలిపించి విజయం సాధిస్తామని విలుకానిపల్లిస్థానిక టిడిపి నేత రాష్ట్ర పంచాయతీ చాంబర్ప్రతినిధిక్రమశిక్షణ గల నేతసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి అత్యంత విశ్వాసపాత్రులు గోపిరెడ్డి వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు

శుక్రవారం ప్రాదేశిక పరిధిలోని ఆంధ్రకేసరి నగర్ గిరిజన కాలనీలో ప్రచారం నిర్వహించారుఇంటింటికి వెళ్లి అభ్యర్థిని పరిచయం చేసి కరపత్రాలు అందించి ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ రెండున్నర సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధిని గిరిజన సంక్షేమానికి చేస్తున్న కృషిని ఓటర్లకు వివరించారు.ఈ ప్రచారంలో స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

ఎన్నికల విధులలో ఉన్న వాటర్ లు పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోండి

పూతలపట్టు ఆర్వో ప్రమోద వల్లి



స్వర్ణ సాగరం పూతలపట్టు అక్టోబర్ 30

చిత్తూరుజిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు పూతలపట్టు మండల ప్రజా పరిషత్ పరిధిలోని, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల ఎన్నికలకు సంబంధించి 5– 11– 2026 జరగబోవు 2.వ సాధారణ ఎన్నికల నిమిత్తం పూతలపట్టు మండల ప్రజా పరిషత్ పరిధిలో ఓటు హక్కు కలిగిన ఉన్నటువంటి ఎన్నికల విధులలో పాల్గొంటున్న పోలింగ్ సిబ్బందికి, పోస్టల్ బ్యాలెట్ కొరకు పూతలపట్టు మండల ప్రజా పరిషత్ కార్యాలయం కార్యాలయంలో మీటింగ్ హాల్ నందు రిటర్నింగ్ అధికారి తేదీ 1–11–2026 నుండి 2–11–2026 తేదీ లలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల విధులు ఉన్న సిబ్బంది విధిగా వారి యొక్క దరఖాస్తు ఎన్నికల డ్యూటీ ఉత్తర్వులు,మరియు ఓటర్ కార్డు జిరాక్స్ ప్రతులను జతపరిచి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది.

"ఇస్కపాలెం" "ప్రాదేశికానికి"" గుర్తింపు" తెస్తా

టిడిపి ఎంపీటీసీ ఇంగిలాల నిర్మలమ్మ



తోటపల్లిగూడూరుస్వర్ణ సాగరం అక్టోబర్ 30

మండలకేంద్రంపరిధిలోని ఇస్కపాలెం ప్రదేశికాని కిప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకుసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్థానిక టిడిపి నేతలసంపూర్ణ సహకారంతో తన వంతు కృషి చేస్తానని ఇక్కడ నుంచి ఎంపీటీసీగా తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేస్తున్న ఇంగిలాల నిర్మలమ్మ పేర్కొన్నారు.ఈ ప్రాదేశిక పరిధిలోనిపాపిరెడ్డిపాలెం కోవెరపాలెం గ్రామాలను సమన్వయం చేసుకొని ఆ ప్రాంతాలటిడిపి నేతలు కార్యకర్తలు అభిమానుల తోడ్పాటుతో ముందుకు పోతానని తెలిపారు. ఇంగిలాలనిర్మలమ్మ మొదటినుంచి టిడిపిలో క్రమశిక్షణ గల నేతగా మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలిగాగుర్తింపు తెచ్చుకున్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీటీసీ ఎన్నికలలో పోటీ చేస్తున్న తనకు మద్దతునిచ్చి సైకిల్ గుర్తుపై పవిత్రమైన ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ముకుళిత హస్తంతోవిజ్ఞప్తి చేశారు

సైకిల్ గుర్తుకు ఓటేయండి!

కూటమి అభ్యర్థులను గెలిపించండి.. రిషితా రెడ్డి ఇంటింటి ప్రచారం,



స్వర్ణసాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం కల్లిపూడి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి శుక్రవారం గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులను కలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుతో జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో ఉన్న రావిళ్ల మునిరాజా నాయుడు, ఎంపీటీసీ అభ్యర్థి కొప్పల నవీన్‌లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.గ్రామ సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. గ్రామంలోని మహిళలు, పెద్దలు రిషితా రెడ్డికి స్వాగతం పలికారు.

swarna sagaram_Swarna sagaram.qxd 10/30/2026 10:24 PM Page 2

నోటుకు ఓటు-ప్రపంచానికి చేటు

బంగారుపాళ్యం మండలంలో జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన



బంగారుపాళ్యం,స్వర్ణసాగరం, అక్టోబరు 30

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో శుక్రవారం జైభారత్ ప్రతినిధులు దార్ల చంద్రకళ,మణి లు డబ్బుకు ఓటు సమాజానికి చేటు అనే కార్యక్రమంలో ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జైభారత్ కౌన్సిల్ మెంబర్ చంద్రకళ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు డబ్బులు తీసుకోకుండా నిజాయితీగా ఓటు వేయాలని అలా కాకుండా డబ్బులు తీసుకొని ఓటు వేస్తే అమ్ముడు పోయినట్లు అవుతుందని అన్నారు.అలాగే బంగారుపాళ్యం మండల కేంద్రంలో ఓటు హక్కు విలువలు కలిగిన పోస్టర్లను అతికించారు.ఈకార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు

సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

దాసరి జనార్ధన్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



స్వర్ణ సాగరం కె వి బి పురం:

కెవిబి పురం మండలంలో సిపిఎం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులుగా కోనూరు స్థానానికి మండల కార్యదర్శి నాగరాజు, సూరమాల స్థానానికి కామ్రేడ్ వరలక్ష్మి అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఎం నాయకులను ఎంపీటీసీ అభ్యర్థులుగా ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆందోళనలో ప్రజలు ఉన్నారని వారి సమస్యలపై నిత్యం ప్రభుత్వ ఆఫీసుల వద్ద అధికారుల వద్ద ఆందోళన చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు .ఈ స్థానిక ఎన్నికలు అధికార ప్రతిపక్ష పార్టీలు ధన దాహంతో డబ్బులు పంచి మందు విచ్చలవిడిగా చల్లి ఎలాగైనా నెగ్గాలని పంతంతో ఓట్ల రాజకీయాలను ధన రాజకీయాలుగా మార్చారని ఆవేదన చెందారు. లాభాపేక్ష ఆశించకుండా పనిచేస్తున్న సిపిఎం కార్యకర్తలను ఆదరించి గెలిపించి తమ సమస్యల పరిష్కారం కొరకు అండగా నిలవాలని ప్రజల మద్దతు పలకాలని తమ ఓటును సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ముద్రించి అఖండ విజయాన్ని చేకూర్చాలని ప్రజలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో కోవనూరు ఎంపీటీసీ అభ్యర్థి నాగలాపురం నాగరాజు, సూర మాల ఎంపీటీసీ అభ్యర్థి కే వరలక్ష్మి సిపిఎం నాయకులు శంకరయ్య లక్ష్మయ్య గంగయ్య సునీత సక్కమ్మ జగ్గారెడ్డి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు'

ఎంపీటీసీ అభ్యర్థి దేవాజిని అఖండ విజయంతో గెలిపిద్దాం

మండల అధ్యక్షుడు రంగారావు హరిబాబు నాయుడు



ఐరాల, స్వర్ణ సాగరం అక్టోబర్ 30

ఐరాల మండలం 44 బొమ్మ సముద్రం సెగ్మెంట్ ఎంపీటీసీ దేవజిని అఖండ విజయంతో గెలిపించాలి మండల అధ్యక్షుడు హరిబాబునా యుడు , ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నది, ఈ నేపథ్యంలో టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి దేవాజి, ఐరాల మండలం జడ్పిటిసి అభ్యర్థి మహేష్ స్వోరో, బొమ్మసముద్రం, గ్రామంలో జోరుగా ప్రచారం సాగిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లోని ప్రజలు వీరికి బ్రహ్మరథం పడుతున్నారు, ప్రచారంలో భాగంగా ఐరాల మండల అధ్యక్షుడు గడప కడుక్కో వెళ్లి ప్రతి ప్రతి ఒక్కరిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని, ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం సత్తా చాటాలి . యస్సి సెల్ అధ్యక్షుడు వి సాధు



స్వర్ణ సాగరం కె వి బి పురం:

కేవీ బి పురం మండలం కలతూర్ పంచాయతీ ఎస్ ఎల్ పురం, కస్తూరి పురం,కొత్తలమిట్ట,లో జరిగిన ఎన్నికల ప్రచారం లో భాగంగా, జడ్పీటీసీ అభ్యర్థి కల్పన ఎంపిటిసి ఎన్నికలో కూటమి అభ్యర్థి వెంకటకృష్ణయ ను అందరూ కలిసి కట్టుగా పని చేసి గెలిపించాలని, సైకిల్ గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి కరపత్ర లను అందిం చరూఈ కార్యక్రమంలో. జెనసేనా మండల అధ్యక్షులు వి థామస్, రజిత గోవర్దన్ యాదవ్, దొరై,గారు, గణపతి రెడ్డి హరి అక్కిల్ ఐటీడీపీ, సుకుమార్, బాబు, జయకుమార్ ,చంద్ర,సుమన్,వెంకటేష్, స్టాలిన్,బంగారయ్య, వివిమల్, బాల, తులసి కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

అమర రాజా గ్రోత్ కారిడార్‌లో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరం

ప్రతి వస్తువు సురక్షతంగా గమ్యస్థానానికి చేరడం వెనుక డ్రైవర్ల కృషి ఎంతో ఉంటుంది







స్వర్ణ సాగరం పూతలపట్టు అక్టోబర్ 30

డ్రైవర్ల ఆరోగ్యం, భద్రత మరియు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అమర రాజా గ్రూప్ ఆధ్వర్యంలో చిత్తూరులోని అమర రాజా గ్రోత్ కారిడార్‌లో శుక్రవారం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. అమర రాజా గ్రూప్ లాజిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన ఎస్‌వీ అరవింద్ కంటి ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మందికి పైగా డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి చూపు మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉన్న డ్రైవర్లకు ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశారు.రాజన్న ఫౌండేషన్ ద్వారా అమర రాజా గ్రూప్ విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి పలు రంగాల్లో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా సంస్థకు రవాణా సేవలు అందించే లారీలు, కంటైనర్లు, ఇతర భారీ వాహనాల డ్రైవర్ల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్ ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సప్లై చైన్ హెడ్ భరత్ స్వామినాథన్ మాట్లాడుతూ, "ప్రతి వస్తువు సురక్షితంగా గమ్యస్థానానికి చేరడం వెనుక డ్రైవర్ల కృషి ఎంతో ఉంటుంది. వారు చేసే ప్రయాణం సురక్షితంగా సాగాలంటే వారి ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా, ఎక్కువ సమయం రహదారులపై గడిపే డ్రైవర్లకు కంటి చూపు విషయంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవడం అవసరం. ఈ శిబిరం ద్వారా వారికి అవసరమైన వైద్య పరీక్షలు, కళ్లద్దాలు అందించడంతో పాటు, ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించగలిగాం. సంస్థ కార్యకలాపాల్లో కీలక భాగస్వాములైన డ్రైవర్ల సంక్షేమానికి మా ప్రాధాన్యత ఎప్పుడూ ఉంటుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమానికి అమర రాజా గ్రూప్ బ్యాటరీ ప్లాంట్ హెడ్‌లు రాంభూపాల్ రెడ్డి, సంజయ్ కుమార్, హెచ్‌ఆర్ హెడ్ చంద్ర మౌళి, రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్, డాక్టర్ జశ్వంత్, లాజిస్టిక్స్ హెడ్ వి. సులోచన, లాజిస్టిక్స్ సీనియర్ మేనేజర్ చక్రధర్ నలం, మేనేజర్ గోపి మణియం తదితరులు హాజరయ్యారు. లాజిస్టిక్స్ విభాగానికి చెందిన ఇతర సభ్యులు కూడా కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.డ్రైవర్ల ఆరోగ్యం, సంక్షేమం, ముందస్తు ఆరోగ్య సంరక్షణతో పాటు సురక్షిత రవాణాకు ప్రాధాన్యతనిస్తూ అమర రాజా గ్రూప్ ఇటువంటి సామాజిక బాధ్యత కార్యక్రమాలను కొనసాగిస్తోంది. సంస్థ సరఫరా వ్యవస్థ సజావుగా సాగేందుకు నిరంతరం సేవలందిస్తున్న డ్రైవర్ల సంక్షేమానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

కురగొండ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా.. మరోసారి అవకాశం కల్పించండి

200 మంది కార్యకర్తలతో డాక్టర్ దారా అంకయ్య ఎన్నికల ప్రచారం



ఓజిలి (స్వర్ణ-సాగరం)అక్టోబర్ 30

తిరుపతి జిల్లా ఓజిలి మండలం కురగొండ ఎంపీటీసీ సెగ్మెంట్‌లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా, కూటమి నాయకులు బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న కురగొండ పీఏసీఎస్ అధ్యక్షులు డాక్టర్ దారా అంకయ్య ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం కురగొండ గ్రామంలోని బీసీ కాలనీలో సుమారు 200 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా దారా అంకయ్య మాట్లాడుతూ.. గ్రామంలో రోడ్లు, తాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే సుమారు రూ.3 కోట్ల నిధులతో కురగొండ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు మరోసారి తనకు ఎంపీటీసీగా అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్పష్టం చేశారు.ప్రచారానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పలువురు ఆయనకు తమ మద్దతు ప్రకటిస్తూ, గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. దారా అంకయ్యను మరోసారి ఎంపీటీసీగా గెలిపించుకుంటా మని మద్దతుదారులు ధీమా వ్యక్తం చేశారు. దీంతో బీసీ కాలనీలో ఎన్నికల ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బద్వేలు రవి, రాగిమణి, నారాయణరెడ్డి, స్వరాజ కృష్ణారెడ్డి, నాగరాజు, మస్తానయ్య, రాజేష్, గోవిందయ్య, రత్నయ్య, కృష్ణయ్య, కన్నమని, సత్యం, వెంకటసుబ్బయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రేణిగుంట స్వర్ణ సాగరం అక్టోబర్ 30

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రేణిగుంట మండలం, కృష్ణాపురం, ఎస్ వి పురం, ఆర్.మల్లవరం, గుత్తి వారి పల్లి, వెదుళ్ల చెరువు, మామండూర్, చైతన్య పురం, సి ఆర్ నగర్, గుండ్రాల కాలువ, శ్రీనివాసపురం, బీసీ కాలనీ ఇంద్రానగర్, దొడ్ల మిట్ట అరుంధతివాడ, హరిజనవాడ, గొల్లపల్లి, చెంగారెడ్డిపల్లిలో మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థి గంగారి సుజాత ని అలాగే ఎంపీటీసీ సభ్యులు నాగరాజ్, హేమలత, దిలీపులను అఖండ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎంపీ మద్దెల గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతూ, వారి సమస్యలను తన సమస్యలుగా భావించే మంచి మనసున్న నాయకుడు రమేష్ తీస్తానికి సంస్థలు ఎన్నికల్లో రమేష్ సతీమణి సుజాత ని ఈ జడ్పీటీసీ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో జగనన్న పాలనలో సంక్షేమ పథకాలతో పేదలకు కొండంత అండ లభించిందని, కానీ నేడు రాష్ట్రంలో అటువంటి పరిస్థితి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గడప గడపకూ వెళ్లినప్పుడు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తెస్తున్నారని, ఆ నిరసననంతా రాబోయే ఎన్నికల్లో ఓటు రూపంలో చూపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాబట్టి, జడ్పీటీసీ అభ్యర్థి సుజాత కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో విజయం చేకూర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధగుంట సుధాకర్ రెడ్డి, తిరుమలరెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, రమేష్, శ్రీధర్ రెడ్డి, సంధ్య, ముద్దు రాయలు, రవి, బంగారమ్మ, మహదేవరెడ్డి, బాబ్జి రెడ్డి, శేషారెడ్డి, వెంకట్ రెడ్డి, గణేష్, లోకనాథ్ రెడ్డి, ధనంజయలు, ముని రెడ్డి, ముని రెడ్డి, మంజుల, సుబ్రహ్మణ్యం యాదవ్, గిరి రెడ్డి, హాజీ భాష, కడప సాహెబ్, తిరుమలేష్, ప్రసాద్, లోకేష్, మునికృష్ణ, రాజేంద్ర, రాజేంద్ర, మురగయ్య, మునికృష్ణ, చంద్రమౌళి, లక్ష్మీనారాయణ, యుగంధర్, పురుషోత్తం, శీను యాదవ్, దయాకర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతదాసుపల్లి సెగ్మెంట్‌లో టీడీపీ ఎన్నికల ప్రచారం

నాలుగు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు పుట్టి సుప్రజ, ధార కృష్ణ ప్రసాద్



గూడూరు : (స్వర్ణ సాగరం) అక్టోబర్ 30

గూడూరు మండలం సంతదాసుపల్లి ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఇందులో భాగంగా శుక్రవారం ఎంపీటీసీ అభ్యర్థి పుట్టి సుప్రజ, జడ్పీటీసీ అభ్యర్థి ధార కృష్ణ ప్రసాద్ పగడాలపల్లి, ఈదలపల్లి, మితాత్మకూరు, సంతదాసుపల్లి గ్రామాల్లో పర్యటించి ఓటర్లను కలిశారు.స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పాలనలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గూడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేశారు.పగడాలపల్లిలో మాజీ సర్పంచ్ పుట్టి వెంకటేశ్వర్లు నాయుడు, టీడీపీ నాయకులు తాళ్లూరు వెంకటేశ్వర్లు నాయుడు, ఇనుకుర్తి మల్లికార్జున నాయుడు తదితరులతో కలిసి పుట్టి సుప్రజ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి పుట్టి సుప్రజ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎంపీటీసీగా తనకు, జడ్పీటీసీ అభ్యర్థి ధార కృష్ణ ప్రసాద్‌కు మద్దతు తెలిపి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు నెల్లటూరు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిల్లు చెంచురామయ్య, తిరుపతి పార్లమెంటు జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ రహీమ్, చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రాజు తదితరులు పాల్గొన్నారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

తిప్పవరప్పాడులో టీడీపీ ఎన్నికల ప్రచారం ముమ్మరం

ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల తరఫున గ్రామంలో విస్తృతంగా పర్యటించిన నాయకులు



గూడూరు (స్వర్ణ సాగరం) అక్టోబర్30

గూడూరు మండలం తిప్పవరప్పాడు ఎంపీటీసీ సెగ్మెంట్‌లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి దుద్దా రాఘవరెడ్డి, గూడూరు మండల జడ్పీటీసీ అభ్యర్థి ధార కృష్ణ ప్రసాద్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన నాయకులు స్థానిక ఓటర్లను కలిసి అభ్యర్థుల తరఫున మద్దతు కోరారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీటీసీ అభ్యర్థి దుద్దా రాఘవరెడ్డి, జడ్పీటీసీ అభ్యర్థి ధార కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, గూడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాయకులు ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని పేర్కొంటూ తమ అభ్యర్థులకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, డీవీఎంసీ సభ్యులు అరవ పార్వతయ్య, ఉమ్మడి వెంకటేశ్వర్లు, డీవీఎంసీ మాజీ సభ్యులు దాసరి వెంకటేశ్వర్లు, శ్రీకిరి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తోడేటి శివకుమార్, యనమల దినేష్, కనుమూరు వేణు రెడ్డి, ఎల్లసిరి శ్రీధర్ రెడ్డి, దాసిమని తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 10/30/2026 10:24 PM Page 3

పొగాకు నిషేధిస్తేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

సూచించిన పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్ కామరాజు

రేణిగుంట స్వర్ణ సాగరం అక్టోబర్ 30

పొగాకు వినియోగానికి దూరంగా ఉండాలని రేణిగుంట పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్ కామరాజు కోరారు. శుక్రవారం రేణిగుంట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు విద్యార్థులు– మానసిక ఆరోగ్యం పొగాకు ఉత్పత్తుల వాడకం– దుష్ప్రభావాలు పై గాజులమండ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులైన చుట్ట, బీడీ, సిగరెట్, జర్దా, గుట్కా, మోవా, ఖైనీ తదితర పదార్థాలు, గాంజా వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను



వివరించారు. పొగాకు వినియోగం నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలకు కారణమవుతుందని తెలిపారు. చిన్న వయస్సులోనే చెడు అలవాట్లకు బానిసలైతే భవిష్యత్తులో ఆరోగ్యం దెబ్బతింటుందని, విద్యార్థులు పొగాకు ఉత్పత్తులకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుల ఒత్తిడి, పరీక్షల భయం, కుటుంబ సమస్యలు, స్నేహితులతో తలెత్తే విభేదాలు వంటి కారణాలతో మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందని వివరించారు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమైనదని, మనసులోని బాధలను దాచుకోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవాలని సూచించారు. ప్రతిరోజూ వ్యాయామం, యోగా, ధ్యానం, క్రీడలు, మంచి నిద్ర, పోషకాహారం అలవాటు చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు. ఆందోళన, నిరాశ, ఒంటరితనం వంటి సమస్యలు ఎక్కువకాలం కొనసాగితే నిపుణుల సలహా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ జీవితంలో మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పొగాకు రహిత సమాజ నిర్మాణంతో పాటు మానసికంగా ఆరోగ్యవంతమైన యువతను తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆశాకార్యకర్త ఛాముండేశ్వరి పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

మండల అధ్యక్షుడు హరిబాబు నాయుడు



ఐరాల, స్వర్ణ సాగరం అక్టోబర్ 30

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కామినేనివారిపల్లిలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా టీడీపీ ఐరాల మండల కన్వీనర్ హరిబాబు నాయుడు ప్రచారం నిర్వహించారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థిగా జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న మహేష్‌కు, ఎంపీటీసీ అభ్యర్థిగా టీడీపీ తరపున బరిలో ఉన్న ప్రతాప్ నాయుడుకు ప్రజలు మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.జడ్పీటీసీ అభ్యర్థి మహేష్‌కు మద్దతుగా ఓటు వేసి అఖండ విజయం అందించాలని, అదేవిధంగా ఎంపీటీసీ అభ్యర్థి ప్రతాప్ నాయుడుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని హరిబాబు నాయుడు పిలుపునిచ్చారు.

తిప్పవరపాడులో వైసీపీ అభ్యర్థి సునీల్ కుమార్ రెడ్డి ఇంటింటి ప్రచారం

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అభ్యర్థి వెల్లడి



గూడూరు (స్వర్ణ సాగరం), అక్టోబర్ 30

గూడూరు మండలం తిప్పవరపాడు ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఎంపీటీసీ అభ్యర్థి కొండూరు సునీల్ కుమార్ రెడ్డికి మద్దతుగా జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు మెట్టా రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం కందలి, తిప్పవరపాడు, తుంగపాడు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు మెట్టా రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ కొండూరు సునీల్ కుమార్ రెడ్డికి స్థానిక సమస్యలపై అవగాహన ఉందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి అని తెలిపారు. ఎంపీటీసీ ఎన్నికల్లో ఆయనకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు.ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని ప్రజలను నేరుగా కలుసుకున్న నాయకులు స్థానిక సమస్యలు, గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రజల అవసరాలను తెలుసుకుంటూ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎంపీటీసీ అభ్యర్థి కొండూరు సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవే తన ప్రధాన లక్ష్యమని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రచార కార్యక్రమానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మల్లు విజయ్ కుమార్ రెడ్డి, కలికి శ్రీనివాసరెడ్డి, ఈదురు ప్రసాద్, సతీష్, రవి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్న సింగమలలో వైసీపీ ఇంటింటి ప్రచారం,

ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థుల విజ్ఞప్తి,



స్వర్ణసాగరం –తొట్టంబేడు,

తొట్టంబేడు మండలం చిన్న సింగమల పంచాయతీలో వైసీపీ అభ్యర్థులు గురువారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆశీస్సులతో తాటిపర్తి ఎంపీటీసీ అభ్యర్థి డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం, జడ్పీటీసీ అభ్యర్థి ఉన్నం వాసుదేవ నాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో... దూసుకుపోతున్న వైఎస్ఆర్సీపి ప్రచారం..

- నమ్మకానికి ఓటెయ్యండి..

- - ఎంపిటిసి అభ్యర్థిని ఆతూరు జ్యోతి



శ్రీరంగరాజపురం :స్వర్ణసాగరం: అక్టోబర్ 30 :

స్థానిక ప్రజా పరిషత్ ఎన్నికల్లో భాగంగా గంగాధర నియోజకవర్గం, ఎస్ఆర్ పురం మండలంలోని వెంకటాపురం ఎంపిటీసీ సెగ్మెంట్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థిని ఆతూరు జ్యోతి ప్రచారంలో దూసుకుపోతుంది. శుక్రవారం మండలంలోని వెంకటాపురం ఎంపిటిసి సెగ్మెంట్లో విశ్రాంతి వీఆర్వో చిరంజీవి రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోవిందయ్య ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థిని ఇంటింటికి వెళ్లి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు... 29 ఎన్నికల్లో మళ్లీ మోహన్ రెడ్డి సీఎం అవ్వడానికి ఇది ఒక పునాదిగా భావించి వైఎస్ఆర్సిపి పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి అనూహ్య స్పందన లభించడం విశేషం. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు సతీష్ రెడ్డి, రాజేంద్ర, మాజీ సర్పంచ్ మహేష్, కృష్ణయ్య, రమేష్, తదితర నేతలు పాల్గొన్నారు.

కూటమి ఎన్నికల ప్రచారం అదుర్స్

మనుబోలు స్వర్ణ సాగరం



మనుబోలు మండలం గురివింద గుడి గ్రామంలో కూటమి అభ్యర్థుల ప్రచారం అదిరిపోయింది శుక్రవారం గ్రామంలో మన్నెమాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి జెడ్పిటిసి అభ్యర్థి పొట్టేళ్ల ప్రసాద్ ఎంపీటీసీ అభ్యర్థి మన్నెమాల సుజిత ఇంటింటా తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు ఓటర్ల నుండి విశేష ఆదరణ లభించింది గ్రామమంతా పసుపు మాయమైంది ఈ సందర్భంగా జెడ్పిటిసి అభ్యర్థి పొట్టేళ్ల ప్రసాద్ మాట్లాడుతూ కమలపూడి సెగ్మెంట్లో తమకు భారీ మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు స్థాయి స్థానిక నాయకుల బలమే తనకు అండ అన్నారు తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి సేవలు చేసుకుంటానని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మణిమల ఆది రెడ్డి మణిమాల సుధీర్ రెడ్డి శ్రీహరి రెడ్డి చిన్నూరు సుధీర్ రెడ్డి సర్వేపల్లి శివకుమార్ ప్రసాద్ ఓ సూరయ్య ఉమా మహేశ్వర్ రెడ్డి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఒకవైపు దళారుల దోపిడీ.. మరోవైపు ఆర్టీవో వేధింపులు

....రైతులపై ఇంకెన్ని భారాలు?

ధాన్యం రవాణాపై ఆర్టీవో కేసుల నమోదు సరికాదు

బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా అక్టోబర్ 30

అకాల వర్షాలు,కరెంట్ కోతలు,దళారుల దోపిడీతో ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిన రైతులపై ధాన్యం రవాణా పేరుతో ఆర్టీవో అధికారులు కేసులు నమోదు చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ మండిపడ్డారు. శుక్రవారం నేరేడుచర్ల కేంద్రంలో రైతులతో కలిసి ఆయన మాట్లాడారు.ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో క్వింటాల్‌కు రూ.5,000 వరకు పలికిన ధర,దళారుల సిండికేట్ కారణంగా ప్రస్తుతం రూ.3,500 నుంచి రూ.4,000కు పడిపోయిందని తెలిపారు.ఈ పరిస్థితుల్లో రైతులు తమ ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తుంటే ఓవర్‌లోడ్, వాహన పత్రాల పేరుతో ఆర్టీవో అధికారులు అడ్డుకుని కేసులు నమోదు చేయడం రైతులను మరింత కుంగదీస్తోందన్నారు. సాగునీరు,నిరంతర విద్యుత్ లేక అల్లాడుతున్న రైతులపై ప్రతి దశలోనూ భారం మోపితే వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో పడుతుందని హెచ్చరించారు. రవాణా శాఖ అధికారులు నిబంధనల పేరుతో రైతులను వేధించడం ఆపి ,ధాన్యం తరలింపులో వెసులుబాటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు తకెళ్ళ నాగార్జున,షేక్ నాగుల్ మీరా,అరే శ్రీకాంత్, సైదా నాయక్, పత్తిపాక రమేష్,అమరావరుపు సతీష్ కుమార్,గౌతమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చకుంటే కొడంగల్‌లో రేవంత్‌ను ఓడిస్తాం:గిద్ది రాజేష్

భారత వికలాంగుల హక్కుల

పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్ది రాజేష్



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా అక్టోబర్ 30

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, ప్రతి జిల్లాలో కనీసం5,000 బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్ది రాజేష్ డిమాండ్ చేశాడు.శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ మహిళా సాధికారిక సంఘం అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వికలాంగుల డైరెక్టరేట్ ముట్టడిలో అతడు మాట్లాడాడు 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టోలోని 29వ అంశంలో వికలాంగులకు పలు హామీలు ఇచ్చాడని రాజేష్ గుర్తుచేశాడు.వికలాంగుల పెన్షన్‌ను నెలకు రూ.6,000కు పెంచుతామని,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని,బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని,హక్కుల పరిరక్షణ చట్టం–2016ను అమలు చేయడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాడని పేర్కొన్నాడు.ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు కావస్తున్నా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదని అతడు విమర్శించాడు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ప్రభుత్వం వికలాంగులను ఎందుకు విస్మరిస్తోందని ప్రశ్నించాడు.అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను గుర్తించి ప్రత్యేక నోటిఫికేషన్లు ఇవ్వాలని,వికలాంగుల కోసం ప్రత్యేక సంక్షేమ శాఖను ఏర్పాటు చేయాలని,వికలాంగుల కమిషనర్‌గా వికలాంగుడినే నియమించాలని డిమాండ్ చేశాడు.తక్షణమే హామీలను నెరవేర్చకపోతే రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నుంచే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించాడు.రాబోయే ఎన్నికల్లో కొడంగల్‌లో రేవంత్‌కు డిపాజిట్ కూడా రాకుండా చేసి,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని స్పష్టం చేశాడు.ఈ కార్యక్రమంలో పలు వికలాంగ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా గుత్తి నరసింహులు..





గ్రామాల్లో ఘన స్వాగతం

స్వర్ణ సాగరం, చిట్వేలి

తిరుపతి జిల్లా చిట్వేలి మండల జడ్పీటీసీ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన గుత్తి నరసింహులుకు గ్రామాల్లో విశేష స్పందన లభిస్తోంది. పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా ప్రజల ఆదరణే తన బలమని నిరూపించుకునే దిశగా ఆయన సాగిస్తున్న ప్రచారానికి పల్లెల్లో ఆత్మీయ స్వాగతం లభిస్తోంది. అడుగడుగునా పూలు, హారతులతో మహిళలు నీరాజనాలు పలుకుతుండగా, అభిమానులు, అనుచరులు స్వచ్ఛందంగా ప్రచారంలో భాగస్వాములవుతున్నారు. దీంతో చిట్వేలి పరిషత్ పోరులో నరసింహుల ప్రచారం ఆసక్తికరంగా మారింది.తెలుగుదేశం నాయకుడిగా మండలంలోని గ్రామ గ్రామాన పరిచయాలు, ప్రజలతో సత్సంబంధాలు పెంచుకున్న నరసింహులు తొలుత పార్టీ తరపునే జడ్పీటీసీ అభ్యర్థిగా ప్రచారం నిర్వహించారు. అయితే చివరి నిమిషంలో కూటమి సీట్ల సర్దుబాటులో చిట్వేలి స్థానం జనసేనకు కేటాయించడంతో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. తనకు ముందస్తు సమాచారం లేకుండానే చోటుచేసుకున్న పరిణామాలతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో పార్టీలో జరిగిన పరిణామాలను ప్రజలకు వివరిస్తూనే, తనకు ఉన్న ప్రజాబలాన్ని ఎన్నికల బరిలో నిరూపించుకోవాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో శుక్రవారం మండలంలోని ఈశాన్య ప్రాంతమైన చింతలచిలుక నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రాజుకుంట, తిమ్మాయపాలెం, కొత్తపల్లి, గట్టుమీదపల్లి తుమ్మ కొండ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సుమారు 20 వాహనాల్లో వచ్చిన అభిమానులు, అనుచరులతో పాటు వందలాది మంది స్వచ్ఛందంగా ఈ ప్రచారంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయా గ్రామాల్లో మహిళలు హారతులు పట్టి స్వాగతించగా, గ్రామాల ఆలయాల్లో పూజలు నిర్వహించిన నరసింహులు ప్రజల ఆశీర్వాదాలు తీసుకున్నారు.తమకు కష్టం వచ్చినప్పుడు పలకరించి, అవసరమైన సమయంలో అండగా నిలిచిన నాయకుడిగా నరసింహులును గ్రామీణులు గుర్తు చేసుకుంటున్నారు .మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆయనకు లభిస్తున్న మద్దతుకు నిదర్శనంగా నిలుస్తోంది.పార్టీ బలం కంటే ప్రజాబలమే ముఖ్యం అన్న నినాదంతో ఏసీ గుర్తుపై పోటీ చేస్తున్న గుత్తి నరసింహులు, ప్రజలు తనను ఆదరించి నాయకుడిగా నిలబెట్టాలని కోరుతున్నారు. జీవితాంతం చిట్వేలి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, తన శక్తిమేరకు సేవలందిస్తానని గ్రామాల్లో వివరిస్తున్నారు. పార్టీ సమీకరణాలు తారుమారైనా ప్రజలతో తనకున్న అనుబంధమే విజయానికి బాట వేస్తుందన్న ధీమాతో ఆయన సాగిస్తున్న ప్రచారం పరిషత్ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

swarna sagaram_Swarna sagaram.qxd 10/30/2026 10:24 PM Page 4

3 సిగ్మెంట్ టీడీపీ ఎంపీటీసీ ప్రచారం లో దుసుకుపోతున్న మేఘాలదేవి





కొయ్యలగూడెం స్వర్ణ సాగరం ప్రతినిధి అశోక్

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొయ్యలగూడెం పట్టణం 3 సిగ్మెంట్ టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి గంగిరెడ్ల మేఘలాదేవి ప్రచారం జోరుగా కొనసాగుతుంది ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడుగుతూ తెలుసుకుంటూ నేనున్నానని భరోసా ఇస్తు ప్రచారంలో ముందుకు కొనసాగుతున్నరు, కొంతమంది ప్రజలు వారి యొక్క సమస్యలు డ్రైనేజీ సమస్య ఇంటి స్థలం అదేవిధంగా పెన్షన్ల సమస్య తెలుపుకున్నారు,అలాగే మేఘలాదేవి మాట్లాడుతూ ఈ సమస్యలు నేను గెలవగానే పరిస్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది,పదవిలో లేకపోయినా ఎన్నో సమస్యల పరిష్కారం సేవ కార్యక్రమలు చేసారని అలాగే మీలాంటివారు పదవిలో ఉంటే మరెన్నో సమస్యలు పరిష్కారం జరుగు తాయని మంచి అభివృద్ధి సేవ కార్యక్రమాలు చేయగలరని మీలాంటి వారే మాకు కావా లని ప్రచారం వెళ్ళిన చోటల్లా బ్రాహ్మరధం పడుతున్నారు,ఈ ప్రచార కార్యక్రమం లో బొలుసు నాగేశ్వరావు,సత్తిబాబు,కోడెల్లి వెంకటేష్,మారిశెట్టి శ్రీను,మాజీ సర్పంచ్ పోలా సోమయ్య, బాజీ, నాగు,కోడెల్లి రాజశేఖర్,శ్రీను,తులసి, లక్ష్మి,సూరి కృష్ణ, పాల్గొన్నారు.

వెంకటరెడ్డిపాలెం అభివృద్ధికి కృషి చేస్తా సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోవూరు గోపాలయ్య విజ్ఞప్తి

ఓజిలి(స్వర్ణ-సాగరం)అక్టోబర్ 30



తిరుపతి జిల్లా ఓజిలి మండలం వెంకటరెడ్డిపాలెం ఎంపీటీసీ సెగ్మెంట్‌లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా, కూటమి బలపరిచిన అభ్యర్థిగా కోవూరు గోపాలయ్య ఎన్నికల బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను కలిసి తనకు కేటాయించిన సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సందర్భంగా కోవూరు గోపాలయ్య మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆశీస్సులు, సహకారంతో వెంకటరెడ్డిపాలెం ఎంపీటీసీ సెగ్మెంట్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో వీధిలైట్లు,తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తానని హామీ ఇచ్చారు.ప్రజల సమస్య లను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ,వాటి పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. తనకు ఒక అవకాశం కల్పించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సెగ్మెంట్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కోవూరు గోపాలయ్య ప్రజలను కోరారు.

వరకవిపూడిలో డ్రైనేజీ వ్యవస్థ అద్వాన్నం

గత పాలకుల నిర్లక్ష్యం అన్న సన్నారెడ్డి

గ్రామంలో టిడిపి జడ్పిటిసి ఎంపీటీసీ ప్రచారం



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం అక్టోబర్ 30

మండలంలోని వరకవిపూడి గ్రామంలో గత వైసిపి పాలనలో డ్రైనేజీ వ్యవస్థ అద్వాన్నంగా తయారైందని అభివృద్ధి కుంటుపడిందనిశుక్రవారం జడ్పిటిసి జానా రజిని ఎంపీటీసీ గెద్దేబాబులు ప్రచార కార్యక్రమంలోస్థానిక నేత సురేష్ రెడ్డిపేర్కొన్నారుసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహాయ సహకారాలతో ఈ గ్రామాల్లో గిరిజనులకు రేషన్ కార్డులు అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.వరకవిపూడి అనంతపురం గ్రామ రోడ్డు నిర్మాణం అదేవిధంగా పేద వర్గాలకు ఇంటి నివేశన స్థలాలు గృహ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారుఎన్నికలలో జడ్పిటిసి ఎంపీటీసీలను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

మనుబోలు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



మనుబోలు స్వర్ణ సాగరం

మనుబోలు మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి మేదగిరి గీత తరపున శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సూచించారు ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలో తప్ప జిల్లాలో అన్నిచోట్ల కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శించారు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఇంచార్జ్ బళ్ళ హరి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

చేవెళ్ల గిరిజన డిక్లరేషన్‌ను అమలు చేయాలి


హుస్సేన్ నాయక్ డిమాండ్

హుజూర్ నగర్ చేరుకున్న'గిరిజన గళం-తండాలో నిద్ర'యాత్ర

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోతు హుస్సేన్

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా అక్టోబర్ 30

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన చేవెళ్ల గిరిజన డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్ డిమాండ్ చేశారు.సేవాలాల్ సేన ఆధ్వర్యంలో చేపట్టిన 'గిరిజన గళం - తండాలో నిద్ర' యాత్ర శుక్రవారం హుజూర్ నగర్ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా హుజూర్ నగర్ టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక తండాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీలకు స్థానం కల్పించాలని, నామినేటెడ్ పదవుల్లో సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. తక్షణమే తండా అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేసి



ప్రత్యేక నిధులు కేటాయించాలని, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. అలాగే సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని నిర్మించి, గోర్ ట్రైబల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన కార్పొరేషన్ల ఏర్పాటులో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేసిందని గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగా చూడటం మానుకోవాలని హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే తండాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నగేష్



రాథోడ్ పేర్కొన్నారు. ఈ యాత్రకు గిరిజన హక్కుల పోరాట సమితి, లంబాడా హక్కుల పోరాట సమితి (జాతీయ కన్వీనర్ వెంకట్రాం నాయక్), తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం (వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరవత్ రవి నాయక్) తదితర సంఘాలు పూర్తి మద్దతు ప్రకటించాయి.ఈ సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగునాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ధరావత్ రాజేశ్ నాయక్, బాలు నాయక్, నాయకులు శివరాం నాయక్, చక్రు నాయక్, కృష్ణ నాయక్, లావుడియా శ్రీను నాయక్, నాగరాజు నాయక్, నరసింహ నాయక్, సైదా నాయక్, చందు నాయక్, హేమ్లా నాయక్, రాముడు నాయక్, భాష్య నాయక్, చిరంజీవి నాయక్, సురేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, బాలాజీ నాయక్, ఎస్పీ నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, సైదా నాయక్, మట్టపల్లి నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను సన్మార్గానికి వాడాలి



: సీనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా అక్టోబర్ 30

సాంకేతికతను సన్మార్గానికి, సత్కార్యాలకు ఉపయోగించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.హుజూర్ నగర్ ఎండిఆర్ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదలైన 'ఇరుముడి' సినిమాలో పోక్సో చట్టం ప్రాధాన్యతను చూపించారని ప్రస్తావించారు.నిత్యం తమ ఎదుట జరిగే అంశాలను విద్యార్థులు తల్లిదండ్రులు,



ఉపాధ్యాయులతో పంచుకోవాలని సూచించారు. అన్ని విద్యలతో పాటు చట్టాలపై కనీస అవగాహన ఉండటం వల్ల అన్యాయాల నుంచి తమను తాము కాపాడుకోవడమే కాకుండా ఇతరులనూ రక్షించవచ్చని చెప్పారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, అకుంఠిత దీక్షతో శ్రమించి విజయం సాధించాలని పిలుపునిచ్చారు.

హక్కుగా భావించి ఫిర్యాదు చేయాలి:అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 'సురక్ష బచ్‌పన్ అభియాన్' నినాదంతో విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు అదనపు జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆయేషా సరీన్ తెలిపారు. లైంగిక వేధింపులకు గురైనప్పుడు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, దాన్ని చిన్నతనంగా భావించకుండా తమ హక్కుగా గుర్తించాలని పేర్కొన్నారు.అత్యవసర సమయాల్లో 112, 1098 నంబర్లకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవచ్చని, ఉచిత న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని వివరించారు. పోక్సో చట్టం కింద కఠిన శిక్షలతో పాటు మరణశిక్ష కూడా విధించే అవకాశముందని, బాధితుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతారని స్పష్టం చేశారు. కేసుల సత్వర విచారణ కోసం ప్రత్యేక కోర్టులు పనిచేస్తున్నాయన్నారు.కార్యక్రమంలో ఎండీఆర్ హైస్కూల్ కరెస్పాండెంట్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, హుజూర్ నగర్ ఎస్సైలు చలికంటి నరేష్, హనుమా నాయక్, నేరేడుచర్ల ఎస్సై గోపాల్ రెడ్డి, న్యాయవాదులు భూక్య నాగేశ్వరరావు, షేక్ సైదా హుస్సేన్,రామావత్ అడవి రాముడు, ఎం.ఎస్. రాఘవరావు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, బానోతు శంకర్,రామినేని వెంకటేష్, గొట్టే ప్రశాంత్, చనగాని మహేష్,కుక్కడపు సైదులు,ధీరావత్ నాగేందర్ నాయక్,లీగల్ సర్వీసెస్ సిబ్బంది అనిత, సుశీల,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మేకల శ్రీలత విజయానికి జనసేన టీడీపీ నాయకుల విస్తృత ప్రచారం

నక్కలవారికండ్రిగ, నేలబల్లి--రెట్టపల్లిలో ఇంటింటి ప్రచారం..

గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి



గూడూరు: (స్వర్ణ సాగరం) అక్టోబర్ 30

చిలకూరు మండలం నేలబల్లి--రెట్టపల్లి ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ మద్దతుతో జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకల శ్రీలతకు మద్దతుగా శుక్రవారం జనసేన--తెలుగుదేశం పార్టీ నాయకులు నక్కలవారికండ్రిగ, నేలబల్లి--రెట్టపల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ మేకల శ్రీలతను గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి మేకల శ్రీలత మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ మద్దతుతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, తానంకి నానాజీ ఆశీస్సులతో ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజలు తనకు అవకాశం కల్పిస్తే గ్రామంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానన్నారు. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక సంస్థల ఎన్నికల నియోజకవర్గ సమన్వయకర్త తీగల చంద్రశేఖరరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జనసేన, తెలుగుదేశం నాయకులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. మేకల శ్రీలతకు ప్రజలు మద్దతు తెలిపి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.టీడీపీ నాయకులు ఆబాక రమణారెడ్డి, అన్నంరెడ్డి రమేష్ రెడ్డి, మన్నెం సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచనలు, ఆశీస్సులతో జనసేన అభ్యర్థి మేకల శ్రీలతకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఆమెను భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు. రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేస్తారని తెలిపారు.జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కె. మోహన్ మాట్లాడుతూ.. పార్టీ ఆదేశాల మేరకు నేలబల్లి--రెట్టపల్లి, భూదనం గ్రామాలకు చెందిన జనసైనికులంతా టీడీపీ నాయకులతో సమన్వయం చేసుకుని మేకల శ్రీలత విజయానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు అన్వేష్, అంకయ్య, చెంచు కృష్ణ, సాయి చందు, వాకాడు మండల ఏఎంసీ డైరెక్టర్ బసవనూరు భాస్కర్, బసవనూరు మల్లిక, గూడూరు మండల జనసేన నాయకులు నవీన్, రాజు, సాయి, సురేష్, గురుబాబు, వెంకయ్య, ప్రసన్న, శ్రీను, పవన్ తదితరులతో పాటు జనసైనికులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వికాస తరంగిణి వారి సేవలు అభినందనీయం

పర్యాటక సంస్థ అభివృద్ధి మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



సూర్యాపేట.స్వర్ణసాగరం. అక్టోబర్30:

సూర్యాపేట పట్టణ కేంద్రములో పబ్లిక్ క్లబ్‌లో వికాస తరంగిణి సూర్యాపేట.వారి ఆధ్వర్యంలో నిర్వహించిన త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి తిరునక్షత్రం జన్మదిన సందర్భంగా పేదలకు ఉచితంగా నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది. పాల్గొన్నారు.పేదలకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా.తెలంగాణ పర్యాటక అభివృద్ధిసంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ,పేదలకు సేవ చేయడం,నిరుపేదలకు అండగా నిలవడం ఎంతో గొప్ప విషయమని, ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ వికాస తరంగిణి వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి పేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం ద్వారా పలువురు నిరుపేదలకు నూతన వస్త్రాలను అందజేయడం సంతోషకరమైన విషయమన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 10/30/2026 10:24 PM Page 5

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం..

డోర్నకల్లో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ ర్యాలీ

స్వర్ణ సాగరం అక్టోబర్ 30 డోర్నకల్

దేశ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని డోర్నకల్ సీఐ చంద్రమౌళి అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో పట్టణ ప్రజల



భాగస్వామ్యంతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నేటి మీ ప్రాణార్పణం.. రేపటి మా సమర్పణం" అంటూ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నినాదాలు చేశారు.పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ పోలీస్ అమరవీరుడు నున్న మధు స్మారక స్తూపం వద్దకు చేరుకుంది. అక్కడ అమరవీరుడి స్మారకానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశం ప్రశాంతంగా ఉండేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయని పోలీసుల సేవలు, త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు రియాజ్ పాషా, ఝాన్సీ, ఏఎస్ఐ పాపారావు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, వీరన్న, శివ, పాషా, ముజాఫర్, మంగిలాల్, దేవి, నాగమణి, కవిత, యువకులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 30

కనిగిరి పురపాలక సంఘ పరిధిలోని 6వ మరియు 29వ వార్డులకు సంబంధించి నవంబర్ 1వ తేదీ (ఆదివారం) న పోలింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్దం చేసినట్లు కమీషనర్ ఉ అసిస్టెంట్ ఎలక్షన్ అధికారి పి.శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6, వ 29వ వార్డుల పరిధిలో మొత్తం మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. నవంబర్ 3వ తేదీన కంభం రోడ్డులోని ఏఎంసీ కార్యాలయంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆర్డీఓ టి. అజయ్ కుమార్, డీఎస్పీ ఎం. శ్రీనివాసరావు, సీఐ సుబ్రహ్మణ్యం ఎన్నికల ఏర్పాట్లను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు కేంద్రం, మూడు పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించి భద్రతా ఏర్పాట్లు,



పోలీస్ బందోబస్తు, ఓట్ల లెక్కింపు హాలులో చేపట్టిన సౌకర్యాలను పరిశీలించారు.

ఓటర్లు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు

నవంబర్ 1వ తేదీన జరిగే పోలింగ్‌లో 6వ మరియు 29వ వార్డుల ఓటర్లు క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలి. ఓటర్లు తమ ఓటరు సమాచార స్లిప్ (ఎలక్షన్ స్లిప్) లేదా ఎన్నికల సంఘం అనుమతించిన ప్రభుత్వ గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని తప్పనిసరిగా వెంట తీసుకురావాలి. పోలింగ్ కేంద్రాల లోపలికి సెల్‌ఫోన్లు, వాటర్ బాటిళ్లు, అగ్గిపెట్టెలు, సిగరెట్లు తదితర నిషేధిత వస్తువులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించరని తెలిపారు. ఓటర్లు పోలింగ్ సిబ్బంది మరియు పోలీసు అధికారులకు సహకరించి క్రమశిక్షణతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. కావున 6వ మరియు 29వ వార్డుల ఓటర్లందరూ ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ నవంబర్ 1వ తేదీన జరిగే పోలింగ్‌లో పాల్గొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కమీషనర్ కోరారు.

కాంగ్రెస్ పార్టీ కనిగిరి జడ్పీటీసీ అభ్యర్థిగా వేల్పుల రాజశేఖర్

కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 30



మార్కాపురం జిల్లా హనుమంతునిపాడు మండలం నందనవనం పంచాయతీలోని తాళ్లవారి పల్లి గ్రామానికి చెందిన వేల్పుల రాజశేఖర్ కనిగిరి మండలం జడ్పీటీసీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీసేసేందుకు సిద్దమయ్యారు. ఆ మేరకు ఆయన నామినేషన్ దాకలు చేయడంతో పాటు బీ – ఫారాన్ని ఎన్నికల అధికారులు సమర్పించారు. వేల్పుల రాజశేఖర్ హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఎం ఏ పొలిటికల్ సైన్స్ అభ్య సించారు. కాంగ్రెస్ పార్టీలో గతంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా మరియు ప్రస్తుతం ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శిగా భారత్ చోట యాత్రలో కీలకపాత్ర పోషించారు. కనిగిరి కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

29వ వార్డు అభివృద్ధి చెందాలంటే సీపీఎంను గెలిపించండి

వార్డులో సీపీఎం శ్రేణులతో కౌన్సిలర్ అభ్యర్థి కేశవరావు ప్రచార ర్యాలీ





-- కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 30

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా సీపీఎం కౌన్సిలర్ అభ్యర్థి పోలిచర్ల కేశవరావు శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీపీఎం శ్రేణులతో కలిసి వార్డులో ర్యాలీ చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ, మోడల్ బ్యాలెట్ నమూనాలను పంపిణీ చేసి తనకు మద్దతుగా ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే పార్టీ సీపీఎం మాత్రమేనని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కూటమి పార్టీలకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన నిలిచి, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడే సీపీఎం అభ్యర్థికి అండగా నిలవాలని కోరారు.29వ వార్డులో దీర్ఘకాలంగా నెలకొన్న తాగునీరు, వాడుకనీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, వార్డులో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజా సంక్షేమం, వార్డు అభివృద్ధికే ప్రాధాన్యతనిస్తానని, 29వ వార్డు సమగ్ర అభివృద్ధి కోసం తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార ర్యాలీలో సీపీఎం నాయకులు పి. నరేంద్ర, ప్రసంగి, నాగరాజు, బసవయ్య, సురేష్, చంటి, శ్రీను, వెంకటమ్మ, శాంతకుమారి, ఆదిలక్ష్మి, రత్తమ్మ, రుఫియా, రమణమ్మ, మల్లేశ్వరి, లాల్బీ, ఎలిషమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ జేబుల్లోకి మున్సిపల్ ఆదాయం..!

బతుకమ్మ ఘాట్ పద్దే బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలి

ఇరుకు సందుల్లో క్రాకర్స్ దుకాణాలతో ప్రమాదం.. ట్రాఫిక్ సమస్యలు

మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్ బాబా డిమాండ్

స్వర్ణసాగరం డోర్నకల్ అక్టోబర్ 30



దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలను ఈసారి బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాటు చేయాలని మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్ బాబా డిమాండ్ చేశారు. ఏటా ప్రైవేట్ స్థలాల్లో, ప్రధాన రహదారులపై ఇరుకైన ప్రదేశాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు అగ్ని ప్రమాదాల ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రైవేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళ్లకుండా, బాణసంచా దుకాణాల ద్వారా మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయాన్ని సమకూర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. బతుకమ్మ చెరువు వద్ద ఉన్న ఘాట్ ప్రాంగణం దుకాణాల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. అక్కడ స్టాళ్లకు అనుమతులు కల్పిస్తే మున్సిపాలిటీకి ఆదాయం రావడంతో పాటు అగ్నిమాపక భద్రతా చర్యలు చేపట్టేం దుకు, ట్రాఫిక్ నియంత్రణకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రత, మున్సిపాలిటీ ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని ఖాదర్ బాబా విజ్ఞప్తి చేశారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి జెడ్పిటిసి అభ్యర్థి మల్లెల ప్రవీణ్ కుమార్ జోరుగా ఎన్నికల ప్రచారం

కనిగిరి మండలాన్ని అభివృద్ధి చేస్తా ఓటు వేసిఆశీర్వదించండి.....

వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కనిగిరి జడ్పిటిసి అభ్యర్థి మల్లెల ప్రవీణ్ కుమార్ ....



కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 30

జిల్లా పరిషత్ ప్రాదేశిక ఎన్నికలలో నన్ను గెలిపిస్తే కనిగిరి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి మల్లెల ప్రవీణ్ కుమార్ తెలిపినారు. శుక్రవారం కనిగిరి మండలంలోని లింగా రెడ్డి పల్లి చిన్న అలవల పాడు కొత్త పల్లి గ్రామాలల్లో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగించ్చారు. గ్రామాలల్లో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి మల్లెల ప్రవీణ్ కుమార్ ని ఆప్యాతతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి మల్లెల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు ప్రత్యక్షముగా క్షేత్ర స్థాయిలో తెలుసుకొని త్వరిత గతిన పరిష్కరించి అభివృద్ధి చేస్తానన్నాడు.ముఖ్యంగా రోడ్లు ,డ్రైనేజ్ కాలువలు ,తాగునీటి సరఫరా తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉన్నారని, అదేవిధంగా గవర్నమెంట్ స్కూల్లో ఎక్కడైతే డ్రింకింగ్ వాటర్ లేదో, ఆ స్కూల్ల మీద దృష్టి పెట్టి డ్రింకింగ్ వాటర్ వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని మండలంలోని అన్ని పి హెచ్ సి సెంటర్లో ప్రజలకు వైద్య సాయం అందే విధంగా కృషి చేస్తానని, యువత ఉపాధి కోసం ప్రయత్నం చేస్తానని, మరియు మహిళల సంక్షేమ అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తానని ఆయన తెలియజేసినారు.

కొండాపురం సెగ్మెంట్ కాశీపురం జాండ్రపేటలో,తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారం

ఎంపీటీసీ అభ్యర్థి వాకాటి కోటయ్య,జడ్పీటిసి అభ్యర్థి సన్నారెడ్డి అనిత సభ్యులను గెలిపించాలంటూ ప్రచారం

ప్రచారంలో సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి,పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి,నందగోపాల్ రెడ్డి,పాల్గొన్నారు

ప్రచారంలో తెలుగుదేశంకు భారీగా వచ్చిన స్పందన



స్వర్ణసాగరం వాకాడు

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాలు విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో కొండాపురం సెగ్మెంట్ లోని కాశీపురం, జాండ్రపేట గ్రామాల్లో శుక్రవారం తుమ్మల మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఎంపీటీసీ వాకాటి కోటయ్య,జడ్పీటీసీ అభ్యర్థి సన్నారెడ్డి అనిత అభ్యర్థులను గెలిపించాలంటూ ఇంటింటికి తిరిగి కర పత్రాలను పంచారు.ఈ ప్రచారంలో ముఖ్యఅతిధిగా సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి, పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, నందగోపాల్ రెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో గ్రామస్తులు వారికి ఘన స్వగతం పలికారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ పంచాయితీలో అభివృద్ధి కనుమరుగైంది దానిని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలంటూ ఎంపీటీసీ అభ్యర్థి కోటయ్య అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్జల గోపి నాయుడు, సాగునీటి సంఘం అధ్యక్షులు చల్లా జనార్దన్, వెంకట కృష్ణయ్య, మనోహర్, చెంచయ్య, మస్తాన్, నాగభూషణమ్మ, రాయపు రంగయ్య, పారి రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటుకు నోటు పంచె ఎన్నికల సంస్కృతి మారాలన్న సిపిఎం నేత కొండ్రెడ్డి హరినాథ్

రేణిగుంట స్వర్ణ సాగరం అక్టోబర్ 30





రేణిగుంటలో ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే, ప్రశ్నించే సిపిఎం పార్టీ అభ్యర్థికే ఓటు వేద్దాం, రేణిగుంట 3వ సెగ్మెంట్ ఎంపీటీసీ ఎన్నికల సిపిఎం పార్టీ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటరు మహాశయులకు రేణిగుంట సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు సిపిఎం పార్టీ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఎన్. రాజేశ్వరి నాయకత్వంలో వినాయక నగర్ నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేణిగుంట 3వ సెగ్మెంట్ సిపిఎం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి బలిపంగి భారతి ఎన్నికల ప్రచారంలో సిపిఎం నాయకత్వం కొండ్రెడ్డి హరినాథ్, ఎన్. రాజేశ్వరి, సీనియర్ నేత వెంకటరమణ, సెల్వరాజ్, సత్య శ్రీ, రాజశేఖర్, దీప, అమ్ములు, మునిస్వామి, పద్మావతి, రాముడు తదితరులు పాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రం ఇచ్చి సిపిఎం పార్టీ ఎన్నికల గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ప్రజా సమస్యలపై పోరాడే, ప్రశ్నించే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రజా ఓటర్లను కోరారు. రాజకీయ పార్టీల ప్రలోభాలకు, డబ్బుకు లొంగకుండా ఆలోచించి ఓటు వేయాలని వినాయక నగర్, గౌరీ నగర్, పాంచాలి నగర్, బిస్మిల్లా నగర్, వసుంధర నగర్, వివేకానంద కాలనీ ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు.

అక్కంపేటలో కూటమి ప్రచారం

మనుబోలు స్వర్ణ సాగరం



మనుబోలు మండలంలోని అక్కంపేటలో కూటమి ఎంపీటీసీ అభ్యర్థి తరపున టిడిపి నేతలు శుక్రవారం ప్రచారం నిర్వహించారు ఆదిశేషమ్మకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పాంప్లెట్లు పంపిణీ చేశారు అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రఘురాం నాయుడు, కోదండరామిరెడ్డి వేణు, అమీర్ భాష, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు

హోరు.. జోరు.. జడ్పీటీసీ బత్తల సుజాత స్పీడే వేరు!

మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రచారంలో దూకుడు..

విద్యావంతురాలిగా.. ప్రజాసేవకురాలిగా ఆదరణ పొందుతున్న అభ్యర్థి



స్వర్ణ సాగరం కె వి బి పురం:

ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ అభ్యర్థి బత్తల సుజాత వెంకట్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా గ్రామగ్రామాన పర్యటిస్తూ ఓటర్లను కలుస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రత్యర్థులకు దీటుగా ప్రచారంలో వేగం పెంచుతూ ప్రజల మద్దతు కూడగట్టే దిశగా అడుగులు వేస్తున్నారు.కేవీబీపురం మండలంలోని ఆరే సెగ్మెంట్ పరిధిలో ఆరే, కున్నం కలత్తూరు, మోరీస్ కండ్రిగ, శదాశివ పురం, మారప్పరెడ్డి కండ్రిగ, బంగారమ్మ కండ్రిగ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు.విద్యావంతురాలిగా, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం కలిగిన అభ్యర్థిగా బత్తల సుజాతను ప్రజలకు పరిచయం చేస్తూ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తనకు అవకాశం కల్పించాలని ఆమె ప్రజలను కోరుతున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య, ఆరే ధనంజేయులు రెడ్డి , నందకుమార్, లాల్ బాబు, ఢిల్లీ, రాము, హరిబాబు, జాకీర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ప్రచారం ఉత్సాహంగా సాగింది.

కొలనుకుదురులో స్వతంత్ర అభ్యర్థి జోరుగా ఇంటింటి ప్రచారం

మనుబోలు స్వర్ణ సాగరం




మనుబోలు మండలం కట్టువపల్లి ఎంపీటీసీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏకొల్లు సురేష్ బాబు గురువారం కొలనుకుదురు గ్రామంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఆయన, గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తన ఎన్నికల గుర్తు అయిన 'మంచం' గుర్తు పై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనను గెలిపిస్తే కట్టువపల్లి సెగ్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ వంద శాతం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.అభ్యర్థి ప్రచారానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ఓటర్లు ఆయనకు బ్రహ్మరథం పట్టారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఏకొల్లు శ్రీనివాసులు, ఆత్మకూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ జడ్పీటీసీ అభ్యర్థి మల్లెల గోమ్స్

కనిగిరి స్వర్ణ సాగరం అక్టోబర్ 30



కనిగిరి మండల జడ్పీటీసీ ఎన్నికల బరిలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లెల గోమ్స్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చల్లగిరిగల, చిన ఆలవలపాడు, అడ్డరోడ్డు, గురువాజీపేట గ్రామాల్లో కూటమి నాయకులు, గోమ్స్ అన్న మల్లెల అశ్వాద్దామా, శివ కార్యకర్తలతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు.ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కూటమి శ్రేణులు సమన్వయంతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలను, ఓటర్లను కలుసుకుంటూ బీజేపీకి మద్దతు ఇవ్వాలని అభ్యర్థి మల్లెల గోమ్స్ విజ్ఞప్తి చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొని అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు.



రెండు భాగాలుగా విజయ్ దేవరకొండ ‘రౌడీ జనార్ధన’..
తొలిసారి విజయ్‌తో కీర్తి సురేష్ జోడీ

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవల ‘రణబాలి’తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన.. ప్రస్తుతం ‘రౌడీ జనార్ధన’ అనే మాస్ రూరల్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. ‘రాజా వారు రాణి గారు’ చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రవికిరణ్ కోలా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అభిమానుల్లో మంచి అంచనాలు ఏర్పడగా.. తాజాగా సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ‘రౌడీ జనార్ధన’ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయాలని మేకర్స్ ఆలోచిస్తున్నారనే ప్రచారం మొదలైంది. కథా పరిధి, సినిమాలోని అంశాల నేపథ్యంలో రెండు భాగాలుగా తీసుకొస్తే బాగుంటుందనే అభిప్రాయంతో చిత్ర బృందం ఉన్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అయితే ఈ వార్తలపై నిర్మాతలు లేదా దర్శకుడు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతుందా? లేక ఒకే భాగంగా ప్రేక్షకుల ముందుకు వస్తుందా? అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఇటీవల టాలీవుడ్‌లో రెండు భాగాలుగా సినిమాలను విడుదల చేసే విధానం పెరిగింది. కథకు విస్తృతమైన పరిధి ఉన్నప్పుడు, పాత్రలు మరియు కథాంశాలను మరింత వివరంగా చూపించడానికి దర్శకులు ఈ పద్ధతిని ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో విజయ్ దేవరకొండ సినిమా కూడా రెండు భాగాలుగా వస్తుందనే ప్రచారం ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ జోడీపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. కీర్తి సురేష్‌కు కథలో ఎలాంటి పాత్ర ఇచ్చారు? విజయ్‌తో ఆమె కెమిస్ట్రీ ఎలా ఉండబోతోంది? అనే విషయాలు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. ‘రౌడీ జనార్ధన’ను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. క్రిస్టో జేవియర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే మాస్ యాక్షన్ కథగా ఈ సినిమా రూపొందుతోంది. విజయ్ దేవరకొండ మాస్ ఇమేజ్‌కు తగిన కథ, రవికిరణ్ కోలా దర్శకత్వం, కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించడం ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతున్నాయి.





‘ఛావా’ దర్శకుడి కొత్త సినిమా..
శ్రద్ధా కపూర్ ‘ఈతా’ ట్రైలర్ విడుదల!

బాలీవుడ్‌లో సంచలన విజయం సాధించిన ‘ఛావా’ చిత్రానికి దర్శకత్వం వహించిన టాలెంటెడ్ డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం ‘ఈతా’ ప్రముఖ నటి శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. మహారాష్ట్ర సాంస్కృతిక జానపద కళాకారిణి, లావణీ లెజెండ్ విఠాబాయి నారాయణ్‌గావ్‌కర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ బయోపిక్ రూపొందుతోంది. ఈ చిత్రంలో శ్రద్ధా కపూర్ విఠాబాయి పాత్రలో పరకాయ ప్రవేశం చేసి కనిపించనున్నారు. ఆమె కెరీర్‌లో ఇదొక మైలురాయిగా నిలిచే పాత్ర అని ట్రైలర్ చూస్తే స్పష్టమవుతోంది. మహారాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే లావణీ నృత్య రూపం మరియు ఒక సాధారణ మహిళా కళాకారిణి అసాధారణ విజయాలు సాధించే ప్రయాణాన్ని ట్రైలర్‌లో అత్యద్భుతంగా హైలైట్ చేశారు. ప్రముఖ నిర్మాత దినేష్ విజాన్ మాడాక్ ఫిలింస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో టాలెంటెడ్ యాక్టర్ రణ్‌దీప్ హూడా కూడా ఒక కీలకమైన పాత్రలో నటిస్తూ సినిమాపై అంచనాలను మరింత పెంచేశారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

Edited Printed Published & Owned by Embeti Kameswari. And Printed at VSR Publishers and Printers, #1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh.
Published at VSR Publications, 1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR Embeti Kameswari, PRGI. NO. APTEL/26/A2367